కర్నూలు | నంద్యాల
# వార్త
2 నవంబర్ 2022 బుధవారం పేజీలు 4

మండలంలో ఇసుక మాఫియా రెచ్చిపోతోంది. గత వారం రోజుల నుంచి అక్రమంగా నిషేదిత ప్రాంతాల నుంచి భారీ స్థాయిలో ఇసుక రవాణా సాగిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఇసుకపై నిషేదం విధించినా ఆ నిషేదం కోడుమూరులో అమలు కావడం లేదని స్పష్టం అవుతోంది. దీంతో ఇసుక మాఫియాకు అడ్డు అదుపు లేకుండా పోయిందని చెప్పవచ్చు. రాత్రింభవళ్లు అనే తేడా లేకుండా అక్రమ ఇసుక రవాణా సాఫిగా చేసుకుపోవడం గమనార్హం. పట్టణంలో ఇసుక రవాణా చేస్తున్న మోతలతో ప్రజలు విసిగిచెందుతున్నారు. పట్టణంలోకి దాదాపు 40 ట్రాక్టర్ల దాక హంద్రి నుంచి ఇసుకును రవాణా దందా సాగిస్తున్నట్లు సర్వత్రావ్యక్తం అవుతోంది. ఇలా మోత మోగిస్తున్న వాటిని చూసి స్థానికులు నియంత్రించే అధికారుల జాడ ఏమైందని చర్చించుకునే పరిస్థితులు ఏర్పడ్డాయి. అక్రమ ఇసుక రవాణాతో పాటు అసాంఘిక శక్తులపై ఉక్కు పాదాలు మోపాల్సిన పోలీసులు ఎక్కడ మోపుతున్నారనే విషయంపై ప్రశ్నించుకోవాల్సిందే. పబ్లిక్‌గా అక్రమంగా ఇసుక రవాణా సాగిస్తున్న వాటిపై ఇంత వరకు చర్యలు తీసుకోక పోవడంతో నియంత్రించే ప్రభుత్వ యంత్రాంగంపై స్థానికులు పెదవి విరుస్తున్నారు.

కోడుమూరు, ప్రభాతవార్త :

• వివరాలు 2లో



# సైరన్‌లా మ్రోగుతున్న.. ఇసుక ట్రాక్టర్లు..!

- వారం రోజుల నుంచి రాత్రి పగళ్లు అక్రమ ఇసుక దందా..!
- నియంత్రించే అధికారుల జాడ ఎక్కడ...?

## దుద్ది వరగట్టు కొండల్లో చిరుతపులి మృతి..

- మృతి చెందిన చిరుతకు అటవీశాఖ అధికారుల పోస్టుమార్టం..



దుద్ది(కోసిగి), నవంబరు 1, ప్రభాతవార్త

కోసిగి మండల పరిధిలోని దుద్ది గ్రామ సమీపంలో ఉన్న వరగట్టు కొండల్లో చిరుతపులి మృతి చెందింది.. మంగళ వారం ఈ విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు సమాచారాన్ని జిల్లా అధికారులకు అందించారు.. దీంతో జిల్లా అటవీ శాఖ అధికారి శివశంకర్‌రెడ్డి తన సిబ్బందితో హుటాహుటిన చిరుత మృతి చెందిన ప్రాంతానికి వచ్చారు..మృతి చెందిన చిరుతను పరిశీలించి అందుకు గల కారణాలపై విచారించారు.. అనంతరం జాతీయ పులుల సంరక్షణ మండలి(నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటి) వారి అనుమతి తో మృతి చెందిన చిరుతపులికి పోస్టుమార్టం చేయించారు.. పశుసం వర్థక శాఖ సంయుక్త సంచాలకులు నారాయణ స్వామి తన సిబ్బందితో కలిసి గ్రామ సర్పంచ్ వరలక్ష్మి, విఆర్‌వో బసవరాజుల సమక్షంలో పంచనామ చేసి పోస్టుమార్టంను నిర్వహించారు.. అనంతరం జిల్లా అటవీశాఖ అధికారి శివశంకర్‌రెడ్డి మాట్లాడుతూ మృతి చెందిన చిరుతపులి దేహంపై ఎలాంటి గాయాలు కనిపించడం లేదని, కాగా పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా విచారణ చేపట్టుతామ న్నారు..ఈ సందర్భంగా పోస్టుమార్టం నిర్వహించిన చిరుతపులి మృతిదేహాన్ని అక్కడే ఖననం చేసారు..ఈ కార్యక్ర మంలో అటవీశాఖ స్క్వాడ్ రేంజర్ అధి కారి సుదర్శన్, సెక్షన్ అధికారి మణిధ ర్‌నాయుడు, ఆదోని రేంజర్ అధికారి రామ చంద్రుడు, బీట్ అధికారిణి అనురాధలు పాల్గొన్నారు.. చిరుతపులి మృతి చెందిన విషయం తెలుసుకున్న సమీప గ్రామ ప్రజలు మృతి చెందిన పులిని చూడడానికి తండోపతండాలుగా తరలి రావడంతో ఆ ప్రాంతం జనంతో నిండిపోయింది..



## కుక్కల అపరేషన్‌కు.. రూ.19.18 లక్షలు ఖర్చు..!

- కాకిలెక్కలతో ఓ అధికారికి భారీ ముడుపులు
- ఆపరేషన్ తరువాత ఆహారం పెట్టకుండా కుక్కలను వదులుతున్నారు.



నంద్యాల,నవంబర్ 1,ప్రభాతవార్త:

నంద్యాల మున్సిపాలిటిలో రోజుకోక అవినీతి తెరపైకి రావడం పట్టణ ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. గతం లో రూ.23 వేలు స్థానిక అధికా రులు తీసుకున్నారని నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేశారు. పట్టణ ప్రణాళిక విభాగంలో రూ.10 లక్షలు దుర్వినియోగం అయ్యాయని ఓ న్యాయవాది విచారణ జరపాలని కోరినా బుట్టదాఖలైంది. ఓ మున్సి పల్ ఇంజనీరు ఎల్ఇడి బల్బు బిల్లుల్లో చేతివాటంగా రూ.1.16 కోట్లు మాఫిచేసేయత్నం చేశాడని వచ్చిన ఆరోపణలపై విచారణ లేదు. ఇలాంటి సంఘటనలు నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో ఎన్నో జరుగుతున్నా వెలుగులోకి రాకపో వడం విశేషం. పట్టణంలో కుక్కల బెడద అధికంగా ఉందని ప్రజలు పేర్కొన్నారు. గత కొద్దిరోజులు క్రితం చాంద్‌బడలో చిన్నారిని వీధికుక్క కరిస్తే చికిత్స చేసుకొని ఇంటికి వచ్చారు. ఆ బాలుడిని క్షేమ సమాచారం కోసం అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆసుపత్రిని సందర్శించి సంఘీభావం తెలిపారు. కుక్కల బెడద నివారించేందుకు ఏప్రిల్‌లో ఓ కాంట్రాక్టరు టెండరు దక్కించుకున్నారు. ఒక్కొక్క కుక్క ఆపరేషన్ తిండికి రూ.1370ల ప్రకారం టెండర్లు వేశారు. అపరేషన్ చేసిన కుక్కకు ఐదు రోజులు నాణ్య మైన ఆహారం పెట్టాలనే నిబంధన ఉంది. నిబంధనను పాటించకుండా నాశిరకమైన ఆహారం పెట్టడంతో కొన్ని మూగ జీవాలు మృతిచెందినట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. చికెన్ దుకాణాల నుంచి బయటపడేసిన కాళ్లు తెచ్చి కుక్కలకు ఆహారం వేస్తున్నారనే ఆరోపణలున్నాయి. మంచి ఆహారం పెట్టాలన్న నిబంధన ఉన్నా వాటి కడుపులు మార్చి కాంట్రాక్టరు, అధికారులు కుమ్మకై జేబులు నింపుకుంటున్నారన్న ఆరోపణలు న్నాయి. కుక్కలకు పెట్టె ఆహారం కూడ మున్సిపల్ అధికారులు విడిచిపెట్టలేకపోతున్నారనే భావన పట్టణ ప్రజల్లో నెలకొంది. 1800 కుక్కలకు ఆపరేషన్ టెండర్లు వేశారు. ఇప్పటికే 1400 అపరేషన్లు జరిగినట్లు లెక్కలు చూపుతున్నారు. కుక్కలు ఎక్కడ పట్టారు. ఏ వార్డు లో పట్టారు. ఏరోజు పట్టారు అన్ని అంశాలు, రికార్డులు ఎక్కడా ఉండడం లేదని అభిప్రాయాన్ని ప్రజలు వెలిబుచ్చుతున్నారు. దీంతో సుమారుగా లక్షల రూపాయలు ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అయినట్లు అరోపణలున్నాయి. సంబంధిత అధికారులు దీనిపై లోతైన విచారణ చేస్తే నిజనిజాలు బయటకు వస్తాయని ప్రజలు పేర్కొంటున్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలలో వేగం పెంచండి

: మండల స్పెషల్ ఆఫీసర్ లు పర్యవేక్షించాలి - జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు



కర్నూలు, నవంబర్ 1, ప్రభాతవార్త :

ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలు వేగవంతం అయ్యేలా మండల స్పెషల్ ఆఫీసర్ లు పర్యవేక్షించా లని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు ఆదేశించారు మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో మండల స్పెషల్ ఆఫీసర్ లతో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పర్యవేక్షణ పై కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న నవరత్నాలు- పేద లందరికీ ఇళ్లు, ప్రాధాన్యతా భవనాల నిర్మాణం, గ్రామ సచివాలయాల పని తీరు, నాడు - నేడు, గడప గడపకు మన ప్రభుత్వం తదితర పథకాల కింద చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అయ్యేలా మండల స్పెషల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. వారానికి ఒక సారి మండలాల కు వెళ్లి ఎంపిడిఓ, సచివాలయ సిబ్బంది,హౌసింగ్,పంచాయతీ రాజ్ ఇంజనీర్లు తదితర శాఖల మండల స్థాయి అధికారు లతో సమావేశం అయి పనుల్లో పురోగతి చూపించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..ప్రధానంగా నవరత్నాలలో పేదలందరికీ ఇళ్ల పథకం కింద ఇళ్ళ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.. డిసెంబర్ 21 వ తేదీన సామూహిక గృహ ప్రవేశాలు చేయనున్నందున ఆయా మండలాలకు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేలా చర్యలు తీసుకోవాల న్నారు. ప్రతి వారం స్టేజ్ కన్వర్షన్ లో పురోగతి ఉండేలా చూడాలన్నారు . ఇళ్ళ నిర్మాణంతో పాటు అప్రోచ్ రోడ్లు, నీటి సరఫరా, విద్యుత్ కు సంబంధించిన మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకో వాలన్నారు..థర్డ్ ఆప్షన్ కింద నిర్మిస్తున్న లబ్ధిదారులకు ఐసీఐసీఐ బ్యాంకు లో అకౌంట్ తెరవడం, కాంట్రాక్టర్ తో మ్యాపింగ్, డాక్యుమెంటేషన్ పూర్తి చేయించడం వంటి ప్రక్రియలు కూడా వేగవంతం కావాలని సూచించారు . సంఘాల్లోఉన్న మహిళలకు రూ. 35వేలు మెప్మాద్వారా రుణాల మంజూరు పై కూడా దృష్టి పెట్టాలన్నారు . అలాగే సచివాలయాల్లో సిబ్బంది సక్రమంగా పని చేసేలా తనిఖీలు చేయాలన్నారు..జడ్పీ సీఈవో నాసర రెడ్డి, హౌసింగ్ పిడి వెంకటనారాయణ, డిపివో నాగరాజ నాయుడు, మండల స్పెషల్ ఆఫీసర్‌లు పాల్గొన్నారు..

## ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డికి.. అస్వస్థత..!

- ఆసుపత్రిలో చేరిక
- మెరుగైన వైద్యం అందిస్తున్న వైద్యులు
- నిలకడగా ఎమ్మెల్సీ ఆరోగ్యం
- హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చేరిక



అవుకు, నవంబర్1, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు చల్లా భగీరద రెడ్డి సోమవారం అర్ధరాత్రి అస్వస్థతకు గురయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులు హైదరాబాద్ గచ్చిబౌలి లోని ఏఐజీ ఆసుపత్రిలో చేర్పించారు.వైద్యులు మెరుగైన వైద్యం నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఈ మేరకు చల్లా కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ ఆరోగ్య పరిస్థితి పై ఒక ప్రకటన చేశారు.ఎమ్మెల్సీ ఆరోగ్యం నిలకడగా ఉందని స్వతహాగానే శ్వాస తీసుకుంటు న్నారని త్వరలోనే కోలుకోని పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటారని తెలియజేశారు. అనంతరం సోషల్ మీడియాలో ఎమ్మెల్సీ ఆరోగ్యం పై కొన్ని వదంతులు వచ్చాయని వాటిలో వాస్తవం లేదని తెలియజేశారు. వివరాల్లోకి వెళితే ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డికి జాండిస్ రావడంతో మూడు రోజుల క్రితం హైదరా బాద్ గచ్చిబౌలిలోని ప్రముఖ ఏఐజీ ఆసుప్రతిలో మెరుగైన చికిత్స కోసం చేరి ఉన్నారని ప్రస్తుతం వెంటిలేటర్ పై చికిత్స పొంద తున్నారని వైద్యులు మెరుగైన వైద్యం అంది స్తున్నారని ఎమ్మెల్సీకి ఒక సర్జరీ చేయాల్సి ఉందని వైద్యులు తెలియజేశారన్నారు. ఈ సర్జరీ పూర్తవ గానే ఎమ్మెల్సీ కోలుకుం టారని తెలియజేశారు.



## నకిలీ విత్తనాలతో.. నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలకంఠప్ప



ఆదోని రూరల్,నవంబరు 1,ప్రభాతవార్త :

నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నీలకంఠప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఓ పాపిరెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకిరా సెట్స్ కంపెనీ సంబంధించిన పత్తి విత్తనాలను ఆదోనిలో ఉన్న భువనేశ్వరి ఫర్టిలైజర్స్ దుకాణం నందు విక్రయించిన పత్తి విత్తనాలు రైతులు కొనుగోలు చేసి పంట పండక భారీ మోసం మూటకట్టుకు న్నారన్నారు. విరుపాపురం, చిన్నహరివాణం, పెద్దహరివాణం, పెద్దతుంబళం, పెద్దకడుబూరు గ్రామాల రైతులు నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి భారీగా నష్ట పోయారన్నారు. ఎంతో డబ్బులు ఖర్చు చేసి నకిలీ పత్తి విత్తనాలు కొనుగోలు చేసి నేడు నష్టపోయిన రైతులు రోడ్డెక్కితే అధికార యంత్రాంగం నిద్రావస్థలో మునిగి తేలుతోందన్నారు. నకిలీ విత్తనాలను విక్రయించిన కంపెనీని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలను భువనేశ్వరి ఫర్టిలైజర్స్ విక్రయించినందుకు విచారణ చేపట్టి తగు భాద్యులు ఎవరైనా ఉంటే వారి లైసెన్సు అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దిలీప్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మారుతిరావు, సాయినాథ్,యువజన నాయ కులు దేవిశెట్టి వీరేష్,మద్దిలేటి,నిసర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## జలహారతికి జనరల్ నిధులు..!

- బిల్లులో సగానికిపైగా మింగిన నాయకులు, మున్సిపల్ అధికారులు..

ఆదోనిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెద్దఎత్తున నీరు చేరి రాంజల చెరువు నిండుకుండలామారి నీరు బయటకు పొంగుతూ అటు పురప్రజలను, ఇటుప్రకృతి ప్రేమికులను కట్టిపడేస్తూ రాంజల చెరువు విహారయాత్రగా మారింది. చెరువులో భారీఎత్తున నీరు వచ్చి చేరినందుకు కార్తీకమాసం సందర్బంగా మొట్టమొదటిసారిగా పట్టణ,పురప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 7న స్థానిక శాసనసభ్యులు సాయిప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా జలహారతి కార్యక్రమం నిర్వహించనున్న విషయం ఆదోని ప్రజానీకానికి తెలిసిందే. అంతవరకు బాగుంది కానీ..? వివరాల్లోకి వెళితే..

ఆదోని,నవంబరు 1,ప్రభాతవార్త :

జలహారతి పనుల బిల్లు కాస్త కొంతమంది అధికారులు,రాజకీయ నాయకుల సొంత ఖజానా నింపు కోవడానికి మంగళహారతి పలు కుతూ సగానికిపైగానే మింగేసే పనిలో నిమజ్ఞమై ఉన్నారని అటు స్వామికార్యం,ఇటు స్వకార్యంతో జేబులు నింపుకునే ప్రక్రియలో ఉన్నారని సొంత శాఖ అధికారుల నుంచి ఆ నోటా ఈ నోటా పురప్రజల చెవిలో గంట మోగినట్లు గుయ్యమని మోగు తుంది. అది ఎలా అంటారా ఈ జల హారతి కార్యక్రమానికి సంబంధించి వచ్చే ప్రజల సౌకర్యార్థం రామజల పరిసర ప్రాంతం శుభ్రపరచడానికి లక్షల్లో బిల్లు ప్రవేశపెట్టిన ఘనత మన మున్సిపల్ అధికారులు, నాయక ుల అమ్యామ్యాలు, చేతివాటానికి నిదర్శనంగా మారిందని చెప్పకనే చెప్పొచ్చు. పిచ్చిచెట్లు, ముళ్ల కంపలను తొలగించడానికి రూ.లక్షలు జేబులు

2లో



## బాబోయ్ పందులు..!

- వరాహాల కాలనీగా తుగ్గలి ఎస్‌సి కాలనీ
- పందులతో పొంచిఉన్న వ్యాధుల ముప్పు
- చోద్యం చూస్తున్న పంచాయతీ అధికారులు



తుగ్గలి, నవంబరు 1,ప్రభాతవార్త :

మండల కేంద్రమైన తుగ్గలిలోని ఎస్‌సి కాలనీలో పందులు విచ్చలవిడిగా తిరుగుతూ కాలనీవాసులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఎస్‌సి కాలనీవాసులు వాపోతున్నారు. పందులు ఎస్‌సి కాలనీలోని చర్చి, అంగన్‌వాడి సెంటర్, మరిన్ని ఆలయాల వద్ద పందులు గుంపులు గుంపులుగా చేరి పరిసరాలను దుర్గంధం చేస్తున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పందులు జననివాసాల్లో ఇష్టారాజ్యంగా సంచరిస్తున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదంటూ కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పందుల వల్ల దోమలు వృద్ధి చెంది టైఫాయిడ్,మలేరియా, డెంగ్యూ,మెదడువాపు వ్యాధితో పాటు మరిన్ని ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశాలున్నాయని అధికారులపై కాలనీవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు కనీసం ఎస్‌సి కాలనీలో డ్రైనేజీ కాలువలు కూడ శుభ్రం చేయడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి డ్రైనేజీ కాలువలు శుభ్రం చేసి విచ్చలవిడిగా సంచారం చేస్తున్న పందులను అరికట్టాలని ఎస్‌సి కాలనీవాసులు కోరుతున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మ్యాథ్స్ లెక్చరర్ లేక విద్యార్థుల అవస్థలు..




పత్తికొండ, నవంబర్ 1, ప్రభాతవార్త :

పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశా లలో విద్యార్థులకు మ్యాథ్స్ అధ్యాపకుడు లేక ఎంపీసీ ఫస్ట్ అండ్ సెంకడ్ ఇయర్ విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతు న్నారు. విద్యాబోధనలో విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తు న్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ షమీర్ బాషా కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ డీఈవోగా బాధ్యతలు ఉన్న కూడా తమ సొంత కళాశాలకు న్యాయం చేయలేకపోతున్నరన్నారు. విద్యార్థులతోపా టు విద్యార్థి సంఘాల నాయకులు ప్రశ్నిస్తే ఈ కళాశాలకు మంచి రోజులు వస్తాయని చెప్పి చేతులు దులుపుకుం టున్నార న్నారు. విద్యార్థులతో స్పెషల్ ఫీజులు వసూళ్లు చేసుకుని ఎవరంతట వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నర న్నారు. విద్యార్థుల ఫీజులు వసూళ్లు చేసే సమయంలో ఎవరి వాటా వారు తీసుకునిపోయి ఆ కళాశాల నుండి మైనర్,మేజర్‌కు సంబంధించిన వర్క్‌లు వస్తే దాంట్లో పర్సెంటేజీ వస్తుందని ఆ పర్సెంటేజీ వచ్చే సమయంలో మాత్రం ఆ కళాశాలలో అందరు అధ్యాపకులు ఉన్నట్లు రిజిస్టర్‌లో మాత్రం పేర్లు నమోదు చేస్తున్నరన్నారు.ఇక్కడ పనిచేసే ఒక అధ్యాపకుడు కడపలో డిప్యూటేషన్ పై పనిచేస్తూ ఇక్కడున్న విద్యార్థులకు మాత్రం అన్యాయం చేస్తున్నరన్నారు.ఆ అధ్యాపకుడు ప్రిన్సిపాల్ కనుసన్నల్లో నడుస్తున్నరన్నారు.తుతూ మంత్రంగా ఒక లైబ్రేరి అధ్యాపకుడికి ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఇచ్చి ఆ ప్రిన్సిపాల్ సరైన సమయంలో పర్యవేక్షించడంలేదన్న ఆరోపణలు ఉన్నాయి.ఆ ఇన్‌చార్జ్ ప్రిన్సి పాల్ కూడా విధులకు సరిగ్గా హాజరు కావడంలేద న్నారు. అవగాహనలేని అధ్యా పకుడికి ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ బాధ్యతలు ఇచ్చి కళాశాలను నడిపిస్తున్నరన్నారు.ఈ కళాశాలలో విద్యార్థిని,విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంద న్నారు. ఇటాంటి కళాశాలకు అధ్యాపక పోస్టులు లేకపోతే విద్యార్థులను భావిత రాల విద్యార్థులుగా ఎలా తీర్చిదిద్దుతారని విద్యార్థుల అర్థం చదువు చదివి వ్యర్థం లేకుండాపోతుందన్నారు. ఇలాంటి విద్యా ర్థులే రోడ్డునపడి నిరుద్యోగులుగా మిగిలి పోతారన్నారు.ఇలాంటి కళాశాల పై ఉన్న తాధికారులు చొరవ తీసుకుని ఖాళీగా ఉన్న అధ్యాపకపోస్టులను భర్తీ చేయాల న్నారు. కళాశాలలో మాత్రం గెస్ట్ ఫ్యాకల్టీ అధ్యాపకులను తీసుకున్నామని విద్యార్థు లకు చెబుతున్నారు తప్ప గెస్ట్ ఫ్యాకల్టీ అధ్యాపకులు మూమెంట్ రిజిస్టర్‌లో తప్ప క్లాసుల్లో ఉండరన్నారు. విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని విద్యార్థుల జీవితాలతో చెలగాట మడుతు న్నరన్నారు.ఉన్నతాధికారులు న్యాయం చేయాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫథకాలు

**- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం**



**హాలహర్వి, నవంబరు 1,ప్రభాతవార్త :** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అరులైన వారందరికి సంక్షేమ ఫథకాలు అందిస్తున్న ప్రభుత్వం వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అనా న్నరు. మంగళవారం మండలంలోని అమృతాపురం టోపి మారెమ్మ అవ్వని దర్శించు కుని అనంతరం సిద్దాపురం,బల్లూరు, అమృ తాపురం గ్రామంలో మంత్రి జయరాం గడప గడపకు మనప్రభుత్వ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ముందుగా గ్రామంలోని వైసిపి నాయకులు పూలమాలలతో గ్రామప్రజలు మంత్రికి ఘనస్వా గతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. అనంతరం సచివాలయ అధికారులు,వాలంటరీలతో మాట్లాడి సంక్షేమ పథకాల గురించి అడిగి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని హెచ్చరించారు. అలాగే అక్కచెల్లెమ్మలకు ఏ సమస్య వచ్చినా సమస్య పరిష్కారానికి ముందుంటానని అన్నారు. సిద్దాపురం,బల్లూరు, అమృతాపురం మూడు గ్రామాలకు కలిపి సిఎం జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత నవరత్నాల ద్వార రూ.14.38 లక్షలు ద్వార వివిధ పథకాల ద్వార లబ్ది చేకూర్చి ఒదన్నారు. అలాగే ఆలూరు తాలుకలో 6మండా లకు కలిపి రూ.10,50కోట్లు మంజూరు చేసిందన నా న్నరు. ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి లింగప్ప, ఎంపిపి నెట్టికంటమ్మ,వైస్ ఎంపిపి నాగేష్, ఎంపిటిసిలు,ఎంపిడిఓ ఆంటోని, తహశీల్దార్ మల్లికార్జున,ఎంఈఓ ఈరన్న,ఏఓ శివశంకర్, చింతకుంట సొసైటీ చైర్మన్ సీనప్ప,ఆలూరు మండల కన్వినర్ వీరేష్,భీమప్ప చౌదరి,ఏపిఎం శివయ్య,రాజశేఖర్, బసవరాజు, దిబ్బలింగ, పంచాయతీ సెక్రటరీ ఆనందం, సచివాలయ సిబ్బంది,నాయకులు తదితరులు పాల్గొనా న్నరు.

## జలహారతికి జనరల్ నిధులు..!

**(మొదటి పేజీ తరువాయి)** నింపుకోవడానికి అత్యవసర దృష్ట్యా ప్రజాధనాన్ని మింగడానికి కౌన్సిల్ తీర్మాణంలో కూడా నాయకులు ఆమోదపరచడమూ జరిగింది. ఇక్కడే అధికారులు,నాయకులు వారికున్న విజ్ఞతను ఉపయోగించి పనులు తూతూమంత్రంగా హుటాహుటిన జరిపించింది వాస్తవమే. పనులు చేసే కార్మికులు బైట నుంచి రోజుకూలీకి వచ్చే కార్మికుల ద్వార అని అనుకుంటే మనం చెరువులో కాలేసినట్టే..? ప్రభుత్వం నుంచి నెలనెలా జీతాలు అందుతున్న 41వార్డులకు సంబంధించిన ఇంచార్జ్లు,శానిటేషన్ సెక్రటరీలను లైన్‌లోకి తీసుకుని మొత్తం పట్టణంలో ఉన్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులను(పురపాలక సంఘం నుంచి జీతాలు వస్తున్న వర్కర్లు)నాలుగురోజులు ప్రతిరోజు వారి వీధులలో విధులు నిర్వహిస్తున్న పనులను మద్యాహ్నం నుంచి ఆపించేసి..సగం పని మద్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వందల మందిని రామజల చెరువు హారతి పనులకు రప్పించి త్వరితగతిన పనులు వారి చేత ముగించేసి అమాంతం జలహారతి పనుల బిల్లును మింగేసిన ఘనత అధికారులకు, నాయకులకే దక్కింది. ఈ మంగళహారతి బిల్లు గురించి తెలుసుకున్న వారు పనులన్నీ మాచేత చేయించుకుని బిల్లులు మాత్రం పైస్థాయి అధికారులు మంగళహారతి కానిచ్చేస్తున్నారని అధికారుల తీరుపై సొంత శాఖలోనే తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పిచ్చి చెట్లు,ముళ్లపొదల తొలగింపుకే లక్షలు మింగేస్తే ఇక ఆరోజు జరిపే వివిధ కార్యక్రమాల పేరుతో అధికారులు ఇంకెన్ని లక్షలు మింగుతారోనని పురప్రజల నోట తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నాయకులు,అధికారుల సంబంధాలకు ఇంకెన్ని బిల్లులు సమర్పయామి అంటాయో వేచిచూడవలసిందేమరి..!

## సైరన్‌లా మోగుతున్న ఇసుక ట్రాక్టర్ల మోత

**(మొదటి పేజీ తరువాయి)** ఇసుక మాఫియాతో ఇక్కడ ఉన్న అధికార పార్టీలకు చెందిన నాయకుల ప్రమేయంతోనే ఇసుక రవాణా సాగుతోందన్న విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఇది ఇలా ఉంటే ఈ దందా విషయంపై స్థానిక ప్రతి పక్షాలు, వామ పక్షాల సైతం నోరు మెదపక పోవడం కొసమెరుపు.

**ఇసుక రవాణాపై సెబ్ అధికారుల దాడులు :** పట్టణంలో అడ్డు అదుపు లేకుండా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్లపై మంగళవారం స్థానిక సెబ్ అధికారులు దాడులు చేశారు. ఈ దాడుల్లో కోడుమూరు, వర్కూరు గ్రామాలకు చెందిన 5 ట్రాక్టర్లను పట్టుకొని స్థానిక పోలీసులకు అప్పగించారు. ఈ విషయంపై వివరణ కోరిన ప్రభాతవార్త తో సెబ్ సిఐ శ్యాంప్రసాద్ మాట్లాడారు. పట్టణంలో ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను తాము గుర్తించి వాటిని స్వాదీనం చేసుకొని స్థానిక పోలీసులకు అప్పగించినట్లు సమాధానం ఇచ్చారు. వాటిని స్థానిక పోలీసులు కేసులు నమోదు చేసి రెవెన్యూ అధికారులకు అప్పగిస్తారని అన్నారు. ఇది ఇలా ఇండగా సెబ్ అధికారులు పట్టుకున్న ట్రాక్టర్లు అరంగటకు బయటకు వచ్చి యదావిధిగా మళ్లీ ఇసుక రవాణ చేయడం గమనార్హం.

## శ్రీశైలక్షేత్రపాలకుడికి ప్రధోషకాల అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్01,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారంనాడు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం,అర్చనలను నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా ఆగమసంప్రదాయాయంలో క్షేత్రపాలక పూజకు చాల విశేషస్థానం ఉంది.క్షేత్రపాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు.ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోశాలు,దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి.అదేవిధంగా సంతానం,ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి.ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ,బిల్వోదకం,గంధోధకం, పుష్పోదకం,శుద్దజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరిగింది.

## నిత్యన్నదాన వితరణ పథకంనకు దాతలు విరాళాలు

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్01,ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆద్వార్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకానికి నెల్లూరు జిల్లా వాస్తవ్యులు కలువకొలు పసుపతిరావు అనుదాత కుటుంబ సమేతంగా శ్రీశైలంకు చేరుకోని నిత్యన్నదానంకు రూ.1,01,116/-లను,తెలంగాణా రాష్ట్రాం మహబుబ్‌నగర్ వాస్తవ్యులు మంగళిరాజు దంపతులు రూ.1,01,116/-లను,కాకినాడ వాస్తవ్యులు పండిత్రోలు శ్రీరామచంద్రమూర్తి దంపతులు రూ.1,01,116/ల విరాళమును ముగ్గురు దాతలు విడివిడిగా విరాళాలను పర్యవేక్షకులు అయ్యన్నకు మంగళవారంనాడు విరాళమును అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళం అందజేసారు.తదుపరి దాతను శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

## ఏపిడబ్ల్యూజే నూతన కమిటి ఎన్నిక

**నందవరం నవంబర్. 01ప్రభాతవార్త:** నందవరం మండల విలేకర్ల సమక్షంలో ఎమ్మిగనూరు తాలుకా ఏపిడబ్ల్యూజే నాయకుల ఆధ్వర్యంలో నూతన కమిటి ఎన్నికను మంగళవారం స్థానిక పెద్దపార్కు నందుఎకగ్రీవంగా ఏర్పటుచేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యతిదులుగా తాలుకా నాయకులు పరమేష్, శ్రీనివాసనాయుడు, భీమన్న, రామకృష్ణ, శివలు పాల్గొన్నారు.ఈసందర్బంగా విలేకర్ల సమస్యలపై పలు తీర్మనాలు, విలేకర్ల ఐక్యత, ఏపిడబ్ల్యూజే పోరాటలపై పలు అంశాలను మాట్లాడారు. ముందుగా ఎమ్మిగనూరు విలేకరి విరేష్ మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఎపిడబ్ల్యూజే నందవరం మండల కమిటి అధ్యక్షులుగా ఉపేంద్రరేడ్డి, ప్రదానకార్యదర్శి కుమార్‌నాయుడు, ఉపాద్యాక్షులు దేవదాసు, సహయ కార్యదర్శి విశ్వనాథ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శివరాం, కోశాదికారి ఆర్ భీమ్‌శేఖర్, గౌరవధ్యక్షులుగా ఖాసీం సాబ్, రాజేశేఖర్, గౌరవ సలహదారుగా అస్రఫ్‌లను ఎకగ్రీవంగా ఎన్నికోన్నారు. నూతన కమిటి సభ్యులకు పూలమాల వేసి సన్మానించారు. ఈకార్యక్రమంలో నరసింహారెడ్డి, ఖలీల్, ఉరుకుంద, నాగేష్, సోమన్న తదితరులు పాల్గోన్నారు.

## తరగతి గదిలో పాఠాలు బోధించిన సబ్ కలెక్టర్..

**- కోసిగిలో సబ్ కలెక్టర్ తొలిసారి పర్యటన..**



**కోసిగి, నవంబరు 1, ప్రభాతవార్త :** జిల్లా విభజన నేపథ్యంలో కర్నూలు, నంద్యాల జిల్లాలుగా మారిన తరువాత ప్రభుత్వం డివిజన్ స్థాయిని పెంచి ఆర్డీవో స్థానంలో సబ్ కలెక్టర్‌లను నియమించింది.. ఆదోని డివిజన్ స్థాయిలో అభిషేక్ కుమార్ ఐఎఎస్‌ను సబ్ కలెక్టర్‌గా నియమించడంతో ఆయన తొలిసారిగా కోసిగి మండలంలో మంగళవారం పర్యటిం చారు. ఉపతహశీల్దార్ రుద్రగౌడ్‌తో, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎంఈవో నారాయణలతో కలసి మండలంలోని పలు పాఠశాలలు, సచివాలయాలను సందర్శించారు.. ముందుగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆంధ్రరాష్ట్ర అవతరణకు కారకుడైన శ్రీ పొట్టి శ్రీరాముల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లలర్పించారు.. అనంతరం మండలంలోని పలు పాఠశాల లను సందర్శించారు.. ఇందులో భాగంగా కందుకూరు గ్రామ జెడ్‌పి ఉన్నత పాఠశాలలో తరగతి గదికి వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధించారు.. పంతుళ్ల పనితీరును అడిగి తెలుసుకున్నారు.. పాఠాలు చెప్పే విధానంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.. పాఠ్యా పుస్తకంలోని ఒ పాఠాన్ని తీసి సబ్ కలెక్టర్ బోధించారు.. అలాగే ప్రాథమిక పాఠశాలను సందర్శించి ప్రభుత్వం పిల్లలకు అందిస్తున్న గోరు ముద్ద భోజనంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.. గోరుముద్ద ఎలా ఉందని విద్యార్థులను అడిగి వారితో కాస్త ముచ్చటించారు.. అనంతరం మండలంలోని పలు సచివాలయాలను సందర్శించి అందులోని సిబ్బంది పనితీరు పట్ల అసంతృత్తినివ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ తిక్కస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయులు అమరజీవి పొట్టి శ్రీరాములు

**: జిల్లా అభివృద్ధికి పునరంకితమవుదాం – జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు**

**కర్నూలు, నవంబర్, 01, ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులు అని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు కొనియాడారు..ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నగరం లోని చిల్డ్రన్ పార్క్ లో ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి నగర పాలక సంస్థ మేయర్ బివై.రామయ్య, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, కర్నూలు నగర పాలక సంస్థ కమీషనర్ భార్గవ్ తేజ తో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం కొండా రెడ్డి బురుజు వద్ద ఉన్న తెలుగు తల్లి విగ్రహానికి పుష్పాంజలిఘటించారు. అనంతరం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అధికారులతో కలిసి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పుష్పాంజలి సమర్పించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమర జీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేశారని, వారి త్యాగం తోనే ఆనాడు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు..ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆయనను స్మరించుకోవడం తెలుగువారిగా మన కర్తవ్యం అని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అదే స్ఫూర్తితో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న దృఢ సంకల్పంతో ఉన్నారని తెలిపారుజాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి మాట్లాడుతూ తమిళనాడులో మిళితమై మదరాసీలుగా పిలువ బడుతున్న తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష చేశారన్నారు.. వారి త్యాగం తో తెలుగు వారికి ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటయిందని తెలిపారు.. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కు మూల కారకుడు అమరజీవి పొట్టిశ్రీరాములు అని నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ పేర్కొన్నారు

## అవినీతి నిర్మూలనపై వ్యాసరచన పోటీలు

**దేవనకొండ,నవంబరు 1,ప్రభాతవార్త :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8,9,10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ,ఫీల్డ్ ఆఫీసర్ వాసచారి ఆద్వర్యంలో విద్యార్థిని,విద్యార్థులకు భారతదేశంలో అవినీతి నిర్మూలనకు చేపట్టవలసిన కార్యక్రమాలు ఒక విద్యార్థిగా,భారతీయ పౌరుడిగా భాద్యత అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు సుభాషిని తెలిపారు. ఈ సందర్భంగా సుభాషిని మాట్లాడుతూ చదువుతో పాటు సమాజంలో జరుగుతున్న అంశాలపై విద్యార్థులకు అవగాహన ఎంతో అవసరమన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు మొదటి,ద్వితీయ,తృతీయ బహుమతులను అందచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిడి మద్దిలేటి,సోషల్ ఉపాధ్యాయులు శివనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- రైతుసంఘం నాయకులు డిమాండ్**

**హొళగుంద,నవంబరు 1,ప్రభాతవార్త :** గత 20రోజుల నుండి ఎల్ఎల్‌సి కింద పండించే పంటలు వరి,మిరప,పత్తి పంటలకు నీరు లేక ఎండిపోతున్నాయని,పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతుసంఘం గౌరవ అధ్యక్షులు గాళి వీరభద్రగౌడ్, అధ్యక్షులు సింధువళం క్రిష్ణయ్య,కాకి సీతయ్య,బండ్రాల్ వెంకటేష్,గిరిమల్ల, బసవరాజులు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు కర్ణాటక రాష్ట్రంలోని మోకా నియోజకవర్గంలో ఎల్ఎల్‌సి 2వ సబ్‌డివిజన్ పరిధిలో వేదావతి నదిలో 16వ పిల్లర్ చీలిక వచ్చి ఎల్ఎల్‌సికి నీరు బంద్ చేయడం జరిగిందన్నారు. అటు అధిక వర్షాలు వచ్చినా..ఇటు ఎల్ఎల్‌సికి నీరు ఆగిపోయినా..నష్టపోయేది రైతు లేనని నష్టపోయిన రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. ఎల్ఎల్‌సి కింద సాగు చేసే వరి,పత్తి,మిరప పంటలు పూర్తిగా కుప ్రకూలిపోయాయని వాపోయారు. వరి రైతులకు పంట చేతికందే సమయంలో ఎల్ఎల్‌సికి నీరు లేకపోవడంతో పంటల కోసం పెట్టిన పెట్టుబడులు చేతికందుతాయో.. లేదో..అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఒకపక్క అధిక వర్షాల వల్ల రైతులు నష్టపోతుంటే ఆయకట్టు అధికారుల నిర్లక్ష్యం వల్ల తమ కళ్లెదుటే వరి పంటకు నీరు లేక ఎండిపోతున్నాయన్నారు.

## అమరజీవి పొట్టిశ్రీరాములుకు ఘననివాళి

**పగిడ్యాల, నవంబరు 1, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం పాలమర్రి పాఠశాలలో ఎంఇఓ సుభాన్ అధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములకు ఘనంగా నివాళ్ళుఅర్పించారు. మంగళవారం పాఠశాలలో అంధరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళ్ళుఅర్పించారు. ఎంఇఓ సుభాన్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలితంగా దేశంలోనే ప్రథమంగా భాషా సంయుక్తరాష్ట్రంగా అంధ్రరాష్ట్రం ఏర్పడిందన్నారు. 1953 నంవబరు 1న కర్నూలు రాజధానిగా అ ంధ్రరాష్ట్ర ఏర్పడిందనీ ఎంఇఓ సుభాన్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినీల, సునీత, ఉపాధ్యాయుడు కెపి మల్లయ్య, సోషల్ వేల్ఫేర్ అసిస్టెంట్ నరసింహ, సిఆర్పీ మధునాయుడు, విద్యార్ధినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలి

**దేవనకొండ,నవంబరు 1,ప్రభాతవార్త :** మండల ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి సేవలందించాలని వైద్యాధికారి రమేష్ సూచించారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశలు,వైద్య సిబ్బందికి ఆశాడే సమావేశం నిర్వహించారు. వైద్యాధికారి రమేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మలేరియా సబ్‌యూనిట్ సాయిబాబా మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించాలని అలాగే జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికి రక్తపు పరీక్షలు చేసేందుకు అవసరమయ్యే కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. ఇందులో సిహెచ్ఓ భాగ్యలక్ష్మి,సూపర్‌వైజర్స్ హనుమంతమ్మ,ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలో ఆశాలు పాల్గొన్నారు.

## గుంతల మయమైన రోడ్లకు మరమత్తులు చేపట్టాలి

**పత్తికొండ,నవంబరు 1,ప్రభాతవార్త :** గుంతలమయమైన రోడ్లకు తక్షణమే మరమత్తులు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య,మండల కార్యదర్శి రాజాసాహెబ్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక చదువుల రామయ్య భవనం నుండి పట్టణ పురవీధుల గుండా ర్యాలీ చేపట్టి 4స్థంబాల మండపం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండ పట్టణంతో పాటు,పత్తికొండ నుండి దూదేకొండ వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతిని గుంతల మయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు కావస్తున్నా ఎక్కడా అభివృద్ధి చేసింది లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే రోడ్ల దుస్థితి చూసి కూడా ఏ మాత్రం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పట్టణంలో జననివాసాలు లేని చోట్ల సిసి రోడ్లు వేసి,పేదలు నివాసం ఉంటున్న కాలనీల్లో సిసి రోడ్లు,డ్రైనేజీలు నిర్మించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. నియోజకవర్గంలో రైతులు అధిక మొత్తంలో టమోటా పంటను సాగు చేశారని టమోటాకు గిట్టుబాటు ధర లభించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వం తక్షణమే స్పందించి టమోటాకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. గుంతల మయమైన రోడ్లకు ఏ మాత్రం కాలయాపన చేయకుండ మరమత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీఓ మోహన్‌దాస్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమం సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్ రామాంజనేయులు అధ్యక్షతన జరిగింది. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్,ప్రజాసంఘాల నాయకులు కారన్న,పెద్దఈరన్న,కృష్ణయ్య,రంగన్న,నెట్టికంటయ్య,ఎంకె సుంకన్న,అల్తాఫ్, నజీర్,కొత్తపల్లి, పందికోన సిపిఐ శాఖ కార్యదర్శులు గిడ్డయ్య గౌడ్,జోహరాపురం కాశీ తదితరులు పాల్గొన్నారు.

## శనగల బసవన్నస్వామివారికి విశేష పూజ

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్01,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు త్రయేదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌబాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్దిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్దజలంతో అభిషేకం నిర్వహించారు.తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది.తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

**హొళగుంద,నవంబరు 1,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఏఎస్ఐ శ్రీనివాసులు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళుర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించి అమరజీవి అయిన మహాపురుషుడన్నారు. ఆంధ్రులకు ప్రాత భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కృషి చేశారన్నారు. మహాత్మగాంధీ భోదించే సత్యం,అహింస,హరిజనోద్దరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడన్నారు. 1901మార్చి 16న పడమటి పల్లె నెల్లూరు జిల్లాలో గురవయ్య,మహాలక్ష్మమ్మ దంపతులకు పొట్టి శ్రీరాములు జన్మించారన్నారు. వారి పూర్వికులది ప్రస్తుత ప్రకాశం జిల్లాలోని కనిగిరి ప్రాంతంలోని పడమటి పల్లె గ్రామమని అప్పటికీ ప్రకాశం జిల్లా ఏర్పడలేదన్నారు. పొట్టి శ్రీరాములు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలు శిక్ష కూడా అనుభవించారన్నారు. మళ్లీ 1941-42లో సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వలన మూడుసార్లు జైలుశిక్ష అనుభవించారన్నారు. పొట్టి శ్రీరాములు దేశానికి,రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్01,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కోసం షష్టిని పురస్కరించుకొని దేవస్థానం ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి(కుమారస్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం,షష్టి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా) నిర్వహించ బడింది. ఈ పూజ కార్యక్రమంలో ఏపి ఆటవిశాఖ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి,ఈఓ లవన్న లు పాల్గొన్నారు.కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ,వ్యాపార,వ్యవహారాలలో అటుపోట్లు తొలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగు తాయి.ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతివైపరిత్యాలు సంభవించ కుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,జనులకు ఆయారారోగ్యాలు,అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం,సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు.అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ,వివిధ పళ్ళ రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణదినోత్సవ వేడుకలు

**కోవెలకుంట్ల,నవంబరు 1,ప్రభాతవార్త :** పట్టణంలో పలు చోట్ల అంద్రరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగా స్థానిక అర్యవైశ్య సంఘం నాయకులు పెండేకంటి నాగరాజు.సెక్రటరీ అడ్డగాల్ల సుబ్రమణ్యము మండల సంఘం అద్యక్షులు పట్నము మరళీకృష్ణ,యువజన సంఘతం ప్రసిడెంట్ అభిలాస్‌కృష్ణ, కాల్వ కార్తీక్, రాజారామయ్య ధరణీ,కుమారు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలవేసి అయన సేవలను కొనియాడారు..అలాగే స్థానిక రెవెన్యు కార్యాలయంలో తహశీలుదారు పుష్పకుమారి డిప్యుటి తహశీలుదారు చంద్రశేఖరు విఅర్‌ఓలు, సిబ్బంది కలిసి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి అయనను కొనియాడారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం తథ్యం



**గడివేముల, నవంబర్01, ప్రభాతవార్త ;** మండలంలోని గడిగరేవుల గ్రామం టీడీపీ పార్టీ నాయకులు రాచమళ్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో సేకరించిన ఎమ్మెల్సీ ఓటర్ల డేటాను మంగళవారం నాడు పాణ్యం నియోజకవర్గ ఐటీడీపీ అధికార ప్రతినిధి బీవీఎన్ రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు రాచమళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధిస్తుందన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు ఉపాధ్యాయులు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారన్నారు.

## వైఎస్సార్ బీమాను అందించిన ప్రదీప్‌రెడ్డి



**కౌతాళం, నవంబర్01, ప్రభాతవార్త ;** వైఎస్సార్ బీమా పేదలకు వరమని, ఆపద సమయాల్లో ఆసరాగా ఉంటుందని వైసీపీ యువ నాయకులు ప్రదీప్‌రెడ్డి పేర్కొన్నారు. కౌతాళం గ్రామ సచివాలయం-01 పరిధిలో నివాసముంటున్న మంగళవారం నూర్జహాన్ మరణించారు. వైఎస్సార్ బీమా పథకం ద్వారా మట్టి ఖర్చుల నిమిత్తం ప్రభుత్వ ఆదేశాల మేరకు వైఎస్సార్ బీమా ద్వారా రూ.10 వేలు మంజూరు అయ్యింది. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సహాయం నిమిత్తం రూ.10 వేలను నామినీ అయిన కుమారుడు చాంద్‌బాషాకు యువ నాయకులు ప్రదీప్‌రెడ్డి చేతులమీదుగా అందజేశారు. ప్రభుత్వం బాధితులను ఆదుకునేందుకు వైఎస్సార్ బీమాను ప్రవేశపెట్టిందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాల్‌దినకర్, పంచాయతీ కార్యదర్శి నవీన్‌కుమార్, ఆంజనేయులు, మణి,, మాజీ సర్పంచ్ అవతారం, ఉప సర్పంచ్ తిక్కయ్య, వడ్డే రామన్న, రామక్రిష్ణబాబు, బాషా, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**బేతంచెర్ల, నవంబర్1, ప్రభాతవార్త:** అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేసి సాధించిన ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలను ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి,రెవెన్యూ సిబ్బంది అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.ఎంపిడివో కార్యాలయం నందు ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,ఎంపిడివో వెంగన్న,సిబ్బంది పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.నగర పంచాయతీ కార్యాలయంలో చైర్మన్ సి.హెచ్.చలంరెడ్డి నగర కమిషనర్‌తోపాటు సిబ్బంది అమరజీవి పొట్టిశ్రీరాముల చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిం చారు. అలాగే మండలంలోని సచివాలయాలు,ఇతర ప్రభుత్వ కార్యాలయాలలోను,ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలల్లోను ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాడు రాష్ట్రం కోసం అమరజీవి పొట్టిశ్రీరాములు చేసిన త్యాగాన్ని వక్తలు స్మరించుకున్నారు.

## పొట్టిశ్రీరాములు విగ్రహానికి ఎమ్మెల్యే నివాళులు

**పత్తికొండ, నవంబర్1, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పత్తికొండలో అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహానికి ఎమ్మెల్యే శ్రీదేవి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు కొరకు అమరజీవి పొట్టిశ్రీరాములు ప్రాణ త్యాగం చేశారన్నారు.ఇలాంటి మహోన్నత వ్యక్తిని స్మరించుకుని ఇటువంటి మహనీయుల అందించిన సేవలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆమె సూచించారు.అనంతరం మైత్రి ట్రస్ట్ చైర్మన్ రాంమోహన్, మాదాసు కురువ రాష్ట్ర అధ్యక్షులు సోమలింగడు,బ్రహ్మయ్య పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల లువేసి నివాళులర్పించారు.ఎంపిపి నారాయణదాస్,సర్పంచ్ కొమ్ము దీపికా,లలిత హోటల్ రామచంద్ర, కారం నాగరాజు,మార్కెట్‌యార్డు చైర్మన్,ఎంపిటిసిలు,సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎం పై చర్యలు తీసుకోవాలి

**- తెలుగునాడు విద్యార్థి సంఘం**

**పత్తికొండ, నవంబర్1, ప్రభాతవార్త:** పత్తికొండ మండలం చక్రాల గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల మధ్యాహ్న భోజనం పథకానికి సంబంధించిన బియ్యాన్ని పాఠశాల హెచ్‌ఎం అమ్ముకుని సొమ్ము చేసుకున్నట్లు తెలుగునాడు విద్యార్థి సంఘం నాయకులు మునినాయుడు,పవన్ కుమార్‌లు ఆరోపించారు.పాఠశాలలో దాదాపు 30బ్యాగ్‌ల బియ్యాన్ని అక్రమంగా తరలించి అమ్ముకోవడం జరిగిందని గ్రామ పెద్దలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు బియ్యం గురించి వివరణ కోరగా గ్రామ పంచాయతీ సర్పంచ్ కోటా అని ఆ బియ్యం ప్యాకెట్లు సర్పంచ్ ద్వారానే అమ్ముకున్నట్లు హెచ్‌ఎం వివరణ ఇచ్చారు.మరెక్కడా లేనివిధంగా సర్పంచ్ కోటా బియ్యం ఎలా వస్తాయని ఆ గ్రామపెద్దలు, విద్యార్థులు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.దీని పై సంబంధిత అధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని తెలుగునాడు విద్యార్థి సంఘం నాయకులు పత్తికొండ ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు.వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో పనికి ఆహార పథకం బియ్యం స్కీమ్ లేదని ప్రజలందరికి తెలిసినా హెచ్‌ఎం సర్పంచ్ కోటా బియ్యం అని ఎలా చెబుతాడని గ్రామ ప్రజలకు మాయమాటలు చెప్పేందుకు హెచ్ఎం ఇలా తయారయ్యాడన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులతో హెచ్‌ఎం ఎప్పుడు కూడా వాగ్వివాదానికి దిగుతూ ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నరన్నారు. సంబంధిత జిల్లా అధికారులు ఇలాంటి అధికారి పై చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్సీ ఓటరు నమోదు పై అవగాహన సదస్సు

**పత్తికొండ, నవంబర్1, ప్రభాతవార్త:** పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు పై ఆర్డీవో మోహన్‌దాస్ గ్రామ సచివాలయ సిబ్బంది,వీఆర్వోలు,పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఓటు నమోదు చేసుకునే పట్టభద్రులు 2019నాటికి డిగ్రీ పూర్తయి ఉండాలన్నారు.ఓటు నమోదు కొరకు సంబంధిత దరఖాస్తులను తహసీల్దార్ కార్యాలయంలో పొంది అటెస్టెడ్ చేయించిన డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్,ఆధార్‌కార్డు,ఓటరు కార్డు,ఫోటో జత చేసి సంబంధిత దరఖాస్తులను తహసీల్దార్ కార్యాలయంలో,ఎంపిడివో కార్యాలయంలో అందజేయాలన్నారు.వీటిని సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ఏమైనా తప్పులు ఉంటే దరఖాస్తుదారునికి తెలియజేయాలన్నారు.

**ఎమ్మెల్సీ ఓటు నమోదు పై బీజేపీ ఆధ్వర్యంలో ప్రచారం :** బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కపిలేశ్వరయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు మల్లికార్జున పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు కొరకు ఫారమ్-18 తీసుకుని గ్రామ,వార్డు సచివాలయ మరియు బీఎల్‌వోలకు దరఖాస్తులను ఇవ్వాలని వారు తెలిపారు.ఎమ్మెల్సీ ఓటు నమోదు పై అవగాహన కల్పించాలన్న ఎన్నికల కమిషనర్ ఆదేశాలను స్థానిక అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రామ సచివాలయ వలంటీర్లు ఇన్వాల్వ్ కాకూడదన్న ఎని న్నకల కమిషనర్ ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో పూన మల్లికార్జున,లక్ష్మణ స్వామినాయుడు,భాస్కర్,కర్ణం నరేష్,కర్ణం చంద్ర,నాగేష్,నాగ,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పందులను పెంచడం నేరం..

**వార్త ప్రభావము**



**కోవెలకుంట్ల,నవంబరు 1,ప్రభాతవార్త :** పందుల వల్ల మనుషులకు అర్థము కాని వ్యాదులు ప్రభలుతున్నాయని వాటిని పెంచడము చటట్టరీత్య నేరమని పెంచము మానాలని పందుల పెంపకముదారులతో పట్టణ ఉపసర్పంచు జిసిఅర్ సూర్య నారాయణరెడ్డి చెప్పారు. గత నెలలో సైరవిహారము చేస్తున్న పందులు పట్టించుకోని అదికారుల అనే శీర్శిక ను ప్రభాతవార్త ప్రదానముగా ప్రచురి ంచడము జరిగింది.దీనికి స్పందించిన గ్రామ పంచాయతీ ఎట్టకేలకు సోమవారము గ్రామ పంచాయితీ కార్యాలయంతో పందుల పెంపకముదారులతో ఉపసర్పంచు సమీక్ష నిర్వహించారు.అయన మాట్లాడుతూ పందులను పెంచము చట్టరీత్య నేరమని జిల్లా కలెక్టరు అదేశాల మేరకు వాటిని పెంచడము మానుకోవాలని చెప్పారు. ఉన్న వాటిని కూడా వెంటనే తొలగించాలని చెప్పారు. దీనితో తమకు రెండు మాసాలు గడువు కాలాని కోరగా అయితే ఇకనుండి పెంచకుండా ఉన్న వాటిని త్వరలో ఎత్తి వేయాలని చెప్పారు. అవి కాక మిగిలి పోతే వాటిని గ్రామానికి మూడు కిలో మీటర్ల దూరములో వదలాలని చెప్పారు.ఈఓ బాలాంజనేయులు పాల్గొన్నారు.

## శ్రీశైలం రిజర్వాయర్‌లో బోట్లు నిషేధం

**పగిడ్యాల, నవంబరు 1, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం మూర్వకొండ సమీపంలో ఉన్న శ్రీశైలం రిజర్వాయర్‌లో బోట్ల రాకపోకలను జిల్లా అధికారుల అదేశాలమేరకు నిషేధించడం జరిగిందనీ ఎఎస్ఐ కృష్ణుడు అన్నారు. మంగళవారం మూర్వకొండ ఘాట్‌ను ఎఎస్ఐ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఎస్ఐ మాట్లాడుతూ శ్రీశైలం రిజర్వాయంలో మూర్వకొండ ఘాట్‌నుండి తెలంగాణం రాష్ట్రం కొల్లాపురం వెళ్లే ప్రయాణికులను బోట్లలో తరలించరాదనీ బోట్ల నిర్వాహకులకు సూచించారు. జిల్లా అధికారుల అదేశాలను ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవనీ బోట్ల యజమానులకు ఎఎస్ఐ కృష్ణుడు హెచ్చరించారు. ఎఎస్ఐ కృష్ణుడు వెంట కానిస్టేబుల్ రఫీపాల్గొన్నారు.

# పండ్లతోటల సాగుతో ఆర్థిక లాభాలు



పండ్లతోటను పరిశీలిస్తున్న పిడి అమర్‌నాథ్‌రెడ్డి,డివిఒ

**దేవనకొండ,నవంబరు 1,ప్రభాతవార్త :** రైతులు పండ్ల తోటలు సాగు చేయడం వల్ల ఆర్థిక లాభాలు పొందవచ్చని డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని పి కోటకొండ గ్రామంలో హార్టికల్చర్ కింద సాగుచేసిన చీని,జామ తోటలను డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి,డివిఒ సిద్దలింగమూర్తిలు పరిశీలించారు. ఈ సందర్భంగా పిడి అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ హార్టికల్చర్ కింద ప్రభుత్వం అందిస్తున్న చీని,జామ తదితర పండ్ల మొక్కలు రైతులు ఆసక్తి చూపి పండ్ల తోటలు పెంచితే ఆర్థిక లాభాలు అధికంగా పొందవచ్చని రైతులకు తెలియజేశారు. హార్టికల్చర్ కింద అందిస్తున్న పండ్ల మొక్కలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జామతోటలో రైతు గుంటక పాస్తుండగా పిడి కాసేపు గుంటక పాసి రైతులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ కృష్ణమూర్తి,ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారికి తాత్కాలిక పరిష్కారం



మరమత్తు పనులను పరిశీలిస్తున్న ఎంపిపి భర్త మారయ్య

**చిప్పగిరి,నవంబరు 1,ప్రభాతవార్త :** మండల పరిధిలోని డేగులహాల్ గ్రామానికి వెళ్లే రహదారి అడుగడుగున గుంతలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన ఎంపిపి జూటూరు హేమలత భర్త,వైసిపి యువ నాయకుడు మారయ్య మంగళవారం చిప్పగిరి నుండి డేగులహాల్ గ్రామం వరకు ఉన్న 12కి.మీల రహదారికి నిధులతో గ్రావెల్ వేయించి తాత్కాలిక పరిష్కారం చూపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని నంచర్ల,దౌల్తాపురం,తిమ్మాపురం ,డేగులహాల్,రామదుర్గం,కుందనగుర్తి గ్రామాలకు రోడ్ల మరమత్తుల కోసం ప్రతిపాదనను నిధులు మంజూరు అవ్వగానే రహదారుల మరమత్తులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భర్త మారయ్య,డేగులహాల్ సర్పంచ్ నీలకంఠ,నాయకులు లాల్‌స్వామి,నారాయణస్వామి,చంద్రన్న,మురళిలు పాల్గొన్నారు.

## అన్నదాన విభాగంలో
# పేలిన స్టీం బాయిలర్
## తప్పిన పెను ప్రమాదం

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్01,ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రానికి నిత్యం తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఆధ్వార్యంలో నిత్యన్నదాన వితరణ ప్రతి దినం కొనసాగుతుంది.భక్తుల రద్దిని దృష్టిలో ఉంచుకోని దేవస్థాన అన్నదాన విభాగంలో రమారమి వందల కేజిల్లో అన్నం తయారు చేస్తు భక్తులకు వితరణ చేయడం జరుగుతుంది. శ్రీగిరిక్షేత్రంలో అన్నదానం అరగించిన భక్తుడు మనసారా అన్నదాత సుఖిభవ అనే మంత్రంను పఠిస్తాడు.ఈ నేపథ్యాంలోనే మంగళవారంనాడు అన్నదాన తయారి వెలుపలి బాగంలో అనుకోని రీతిలో స్టీం బాయిలర్ ఒత్తిడికి గురిఅయ్యి ఒక్కసారిగా పేలుడికి గురిఅయింది.ప్రమాద వశాత్తు పేలిన సమయంలో అక్కడ పనిచేసే సిబ్బంది ఎవ్వరు కూడా అక్కడ లేకపోవడంతో పెను ప్రమాదం



వివరాలు అడిగితెలుసుకుంటున్న ఈఓ లవన్న

తప్పింది.అనుకోని రీతిలో పెలుడు శబ్దం వినబడడంతో సిబ్బంది, భక్తులు భయాబ్రాంతులకు గురిఅయ్యారు.సంఘటన స్థలిలో ఎటు వంటి ప్రమాదం అయితే జరుగలేదు.తదుపరి సమాచారం తెలుసు కున్న శ్రీశైలందేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న,పాలక మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, సిబ్బందితో కలసి సంఘటన స్థలంకు చేరుకోని పెలుడుకు గల కారణాలను సిబ్బందిని అడిగితెలుసుకున్నారు.కాగా జరిగిన సంఘటనపై నిపుణులతో సమీక్షించనున్నారు.

# 4న జరిగే మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

**పత్తికొండ,నవంబరు 1,ప్రభాతవార్త :** స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆద్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 4వ తేదీన పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగే మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల చైర్మన్,ఎమ్మెల్యే శ్రీదేవి మంగళవారం తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేయనున్న మెగా జాబ్‌మేళాలో 14ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నాయని ఆమె విలేకర్లకు తెలిపారు. మొత్తం 1450ఉద్యోగాల నియామకాలు ప్రక్రియ జరుగుతుందని కావున 10వ తరగతి నుండి ఐటిఐ,పాలిటెక్నిక్,డిగ్రీ,బిటెక్, ఎంటెక్ పూర్తి చేసిన నిరుద్యోగులందరు మెగా జాబ్‌మేళలో పాల్గొని



జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే శ్రీదేవి

సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జాబ్‌మేళా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాధురి,స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు రాజధానిగా కోల్పోయిన రోజు ఆవిర్బావ దినోత్సవ వేడుకలా..?

– ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఆర్‌జేఏసి నాయకులు

**కర్నూలు విద్య,నవంబరు 1,ప్రభాతవార్త :** నవంబరు 1న రాయలసీమ విద్రోహ దినంగా ప్రకటించాలని ఆర్‌జేఏసి డిమాండ్ చేసింది. కర్నూలు రాజధానిగా కోల్పోయిన రోజు ఆవిర్బావ దినోత్సవ వేడుకలు ఏంటని ప్రశ్నించింది. స్థానిక బ్రహ్మారెడ్డి హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాలులో ఆర్‌జేఏసి ఆద్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆర్‌జేఏసి(రాయలసీమ జాయింట్ యాక్షన్ కమిటీ) నాయకులు రవికుమార్,సీమకృష్ణ,రంగమునినాయుడు, లాజరస్ పాలకొమ్మ అశోక్‌లు మాట్లాడుతూ రాయలసీమ సమాజానికి వాస్తవాలు తెలియాలని 1956లో కర్నూలులో ఉన్న రాజధానిని కోల్పోయిన రోజు నవంబరు 1 అని అన్నారు. ఆ రోజును రాష్ట్ర ప్రభుత్వం ఆవిర్బావ దినోత్సవంగా వేడుకలు జరుపుకోవడాన్ని రాయలసీమ ప్రజానీకం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాయలసీమ సమాజానికి ఇది దుర్దినమని దీనిని బ్లాక్‌డేగా ప్రకటిస్తున్నామన్నారు. 1953 నుండి 1956వరకు కొనసాగిన రాజధాని తిరిగి కర్నూలులో రాజధానిని ఎందుకు ఏర్పాటు చేయలేదని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వైజాగ్‌లో రాజధాని పెడతామని సిఎం జగన్ ప్రకటిస్తే అప్పుడు అదెలా శ్రీభాగ్ ఒప్పందం అవుతుందని వారన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాయలసీమ ప్రజానీకం పాలన రాజధాని కోరడం లేదని ప్రకటనలు చేస్తుంటే ఇంకోపక్క ధర్మాన ప్రసాదరావు విశాఖపట్నం ఏకైక రాజధాని అని ప్రకటించడాన్ని రాయలసీమ సమాజం హర్షించడన్నారు. రాష్ట్ర మంత్రులు వారి ప్రకటనలను వెంటనే వెనక్కి తీసుకోవాలని రాజధాని రాయలసీమలో ఏర్పాటు చేయాలనే మా ప్రజల డిమాండ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి కనిపించడం లేదా..?వినిపించడం లేదా..?అని వారు ప్రశ్నించారు. రాజధానా లేక పూర్తిస్థాయి హైకోర్టు ఏర్పాటా అనేది ప్రభుత్వం నిర్ణయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లప్ప, చంద్రశేఖర్,వినోద్,సురేష్ తదితరులున్నారు.

# శ్రీ భక్తకనకదాసు జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**హొళగుంద,నవంబరు 1,ప్రభాతవార్త :** ఈ నెల 11వ తేదీన జరుగు శ్రీ భక్తకనకదాసు జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మా దాసి–మాదారి కురువ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో మాదాసి–మాదారి కురువ సంఘం గౌరవ అధ్యక్షులు కాళికా ప్రసాద్ మాట్లాడుతూ



సంఘీభావం తెలుపుతున్న కురువ సంఘం నాయకులు

శ్రీ భక్తకనకదాసు జయంతిని ప్రతి సంవత్సరం ప్రభుత్వమే నిర్వహించే విధంగా పర్మినెంట్ జీఓ జారీ చేయాలన్నారు. ఈ నెల 11న మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగే భక్త కనకదాసు జయంతిని జయప్రదం చేయాలని అలాగే అన్ని గ్రామాల్లో మాదాసి–మాదారి కురువ ఎస్‌సి సర్టిఫికేట్ మంజూరుకై వినతిపత్రాలను ప్రజా ప్రతినిధులు,అధికారులకు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే ప్రతి గ్రామంలో యువత పెద్దఎత్తున పాల్గొని శ్రీ భక్తకనకదాసు జయంతిని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోగిలతోట శేషప్ప,వందవాగిలి శేషప్ప,గాదిలింగ,సర్పంచ్ సుధాకర్, చంద్రశేఖర్, పెద్దహ్యాట మల్లయ్య,లక్ష్మణ్,ఎస్‌కె గిరి,మంజునాథ్,మహేష్,శంభులింగ, ఈశ్వర్,రామకోటి,వార్డుమెంబరు మంజు, మల్లయ్య,పెద్దహ్యాట వీరేష్,బసవ,అడివప్ప,విఎంకె యూత్ గాదిలింగ,పంపాపతి, చంద్ర,యువకులు తదితులు పాల్గొన్నారు.

# 1వతరగతి నుండి ఓఎంఆర్‌షీట్ ప్రవేశపెట్టిన ప్రభుత్వం

**పగిడ్యాల, నవంబరు 1, ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం విన్నూత్నంగా నవంబరు 2వతేదీ నుండి 1వతరగతి,2వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల్లో ఉపాధ్యాయులు బబుల్ చేయవలసివుంటుందనీ ఎంఇఓ సుభాన్ అన్నారు. మంగళవారం ఎంఇఓ కార్యాలయంలో అయన విలేఖరులతో మాట్లాడుతూ 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు సంబందించి విద్యార్థులే ఓఎంఆర్‌అర్‌షీట్ నింపవలసివుంటుందన్నారు.ఈ విధానంవల్ల భవిషత్తులో విద్యార్థులు పోటీపరీక్షకు చాలా ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిందనీ ఎంఇఓ సుభాన్ అన్నారు.



మాట్లాడుతున్న ఎంఇఓ సుభాన్

# వేదావతి ప్రాజెక్టుని 8టిఎంసిల సామర్థ్యాన్ని పెంచాలి

**ఆస్పరి,నవంబరు 1,ప్రభాతవార్త :** పశ్చిమ ప్రాంత ప్రజలకు జీవదాయినిగా ఉన్న వేదావతి ప్రాజెక్టును 3టిఎంసిల నుండి 8టిఎంసిలకు పెంచాలని రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ మండల నాయకులు రాజ్‌కుమార్,రామకృష్ణ,అరవింద్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక గాంధీ పార్కులో పల్లెపల్లె తిరుగుదాం



కరపత్రాలను విడుదల చేస్తున్న ఆర్సీసి నాయకులు

ప్రాజెక్టుపై అవగాహన కల్పిద్దాం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం కరువు పీడిత ప్రాంతమని దీనికి ఎన్ని ప్యాకేజీలు ఇచ్చినా నీళ్ల లేకపోతే ఆ ప్యాకేజీలన్నీ గంగలో పోసిన పన్నీరు మాదిరిగానే నిరుపయోగమవుతున్నాయని అన్నారు. కృష్ణానది 9వ సబ్‌బేసిన్‌లో వేదావతి నది ఉందని ఈ నది నుండి మనం అధికారికంగా 28టిఎంసిల నీటిని తీసుకోవడానికి అవకాశం ఉన్న ప్రభుత్వం దీనిని ఎందుకు 3టిఎంసిలకు పరిమితం చేసిందో అర్థం కావడం లేదన్నారు. వేదావతి ప్రాజెక్టును 8టిఎంసిల పూర్తి సామర్థ్యంతో నిర్మించాలని మండలంలోని అన్ని గ్రామాలను ఆయకట్టు గ్రామాలుగా గుర్తించాలన్నారు. హంద్రీనీవా పరివాహక ప్రాంతాల్లో ఉన్న వాగులు,వంకలపైన సబ్ సర్ఫజ్ చెక్ డ్యాంలు నిర్మించాలని రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ ఆద్వర్యంలో నియోజకవర్గంలోని గ్రామగ్రామానికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిలో చైతన్యం తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిసి నాయకులు మహేష్,లక్ష్మన్న,మనోజ్,సాయి,నరేష్,కళ్యాణ్,వీరేష్, ఈరన్న,లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# రత్నాపల్లిలో లంపి స్కిన్ లక్షణాలతో ఎద్దు మృతి

– మరో 3 ఎద్దులు ఈ వ్యాధి సోకినట్లు అనుమానం

**వెల్దుర్తి,నవంబర్1,ప్రభాతవార్త :** మండలంలోని రత్నాపల్లి గ్రామంలో మంగళవారం సోమేష్‌కు చెందిన ఎద్దు లంపి స్కిన్ లక్షణాలతో మరణించింది.ఈ విషయం తెలుసుకున్న వెల్దుర్తి పశువైద్యాధికారిణి శాంతలత గ్రామానికి వెళ్లి మరణించిన ఎద్దును పరిశీలించారు.ఈ వ్యాధి లక్షణాలు ఉన్నట్లు అనుమానం ఉన్న ఎద్దులకు సైతం వ్యాక్సినేషన్‌తో వైద్యసేవలు అందించినట్లు ఆమె తెలిపారు.ఇందుకు సంబంధించి రైతులకు ఆమె పలు సూచనలు చేశారు.ఆమె వెంట సర్పంచ్ ఫక్కీరమ్మ తనయుడు సుధాకర్,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమ నాయకులనే ఎన్నుకోండి

**తుగ్గలి,నవంబరు 1,ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ ఉపాధ్యాయ,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమ నాయకులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజులను ఉపాధ్యాయులు,గ్రాడ్యుయేట్‌లు ఎన్నుకుని తమ నిబద్ధతను చాటుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్ కోరారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ 2023లో జరుగనున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఉపాధ్యాయులు,గ్రాడ్యుయేట్‌లు ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికలు నీతి,నిజాయితీకి మధ్యన జరుగుతున్న ఎన్నికలని ధనికులకు,సామాన్యులకు,సేవాపరులకు మధ్య జరుగనున్న ఎన్నికలన్నారు. గతంలో ఎమ్మెల్సీగా ఎన్నికైన పాలకులు మారినా మన స్థితిగతులలో మాత్రం మార్పు రాలేదన్నారు. మన ఓట్లపై గెలిచిన నాయకులు మనవైపు మాట్లాడకుండ గంగిరెద్దులయ్యారన్నారు. దీంతో మన సమస్యలు పరిష్కారం కావాలంటే అనుభవం,పట్టుదల కలిగిన ఉద్యమ స్ఫూర్తితో ఏదైనా ఓర్పు,నేర్పు కలిగిన అభ్యర్థులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

# పట్టభద్రుల ఓటరు నమోదు తేదీ పొడిగించాలి

**ఆదోని,నవంబరు 1,ప్రభాతవార్త :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు తేదీని డిసెంబరు చివరి వరకు పొడిగించాలని బిజెపి రాష్ట్ర నాయకులు కపిలేశ్వరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక భీమాస్ హోటల్ నందు ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం అసెంబ్లీ ఇంచార్జ్ నాగరాజుగౌడ్ అధ్యక్షతన



మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర నాయకులు కపిలేశ్వరయ్య

ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కపిలేశ్వరయ్య మాట్లాడుతూ పట్టభద్రుల ఓటరు నమోదుకు రాష్ట్ర ఎలక్షన్ కమీషన్ కేవలం 38రోజులు మాత్రమే ఇవ్వడం ఆశ్చర్యానికి గురి చేస్తుందన్నారు. ఇది కూడా గతంలో ఉన్నటువంటి పట్టభద్రుల ఓటరు జాబితాను పూర్తిగా రద్దు చేసి ఇప్పుడు మాత్రమే ఎన్రోల్‌మెంట్ చేసుకున్న వారి ఓట్లను పరిగణలోకి తీసుకుంటామనడం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తున్నట్లు తేటతెల్లమవుతుందని ఆరోపించారు. అలాగే సర్వర్ సరిగ్గా పనిచేయకపోవడంతో ఓటరు నమోదు ప్రక్రియ మందకోడిగా సాగుతుందన్నారు. ఆఫ్‌లైన్‌లో తహాశీల్దార్ కార్యాలయంలో ఇవ్వడానికి వెళితే తిరస్కరిస్తున్నట్లు ఆరోపించారు. ఆన్‌లైన్‌లో ఓటర్ల నమోదు చేసుకున్న అభ్యర్థులను బూత్ లెవెల్ ఆఫీసర్ల వెరిఫికేషన్ చేయకుండ నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎద్దేవ చేశారు. ఓటరు నమోదు ప్రక్రియపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టిందో తెలపాలని వారు డిమాండ్ చేశారు. ఓటరు ఎన్రోల్‌మెంట్‌లో,వెరిఫికేషన్‌లో సచివాలయ వాలంటరీలను ఉపయోగించకూడదని ఎలక్షన్ కమీషన్ క్లియర్‌గా ఆదేశాలు ఇచ్చినప్పటికీ కూడా వాలంటరీలు వెరిఫికేషన్‌లో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టారమేష్,మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్,మలేకర్ శ్రీనివాసులు,బిజెపి పట్టణ అధ్యక్షుడు మహదేవ్, మునిస్వామి,శ్రీనివాసాచారి,ఉరుకుందుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నభోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు : ఎంఇఓ

**వెల్దుర్తి,నవంబర్1,ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న గోరుముద్దను (మధ్యాహ్నభోజనాన్ని)నాణ్యతతో విద్యార్థులకు వడ్డించాలని ఎంఇఓ ఇందిర అన్నారు.మండలంలోని దాసరదొడ్డి గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలను మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.రికార్డులు పరిశీలించారు.విద్యార్థులతో ఎంఇఓ మాట్లాడారు. మధ్యాహ్నభోజనం బాగుందా అని అడిగి తెలుసుకున్నారు. ఇందులో నాణ్యత లోపిస్తే వంట ఏజెన్సీ వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా నాడు–నేడు కింద జరుగుతున్న పనులను ఆమె పరిశీలించారు.విద్యార్థులను జాగ్రత్తగా చూసుకోవాలని హెచ్‌ఎం, ఉపాధ్యాయులకు ఆమె సూచించారు.వేళలు పాటించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో భోదించాలన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఇఓ ఇందిర

# వికేంద్రీకరణకు మద్దతుగా పోరాటానికి సిద్ధం కావాలి

## వైసీపీ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.గోపాల్‌రెడ్డి



**ఆదోనిలీగల్, నవంబర్01, ప్రభాతవార్త ;** రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలని ఉద్దేశ్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ఆలోచనతో విశాఖపట్నం పరిపాలన రాజధానిగా, అమరావతి శాసన రాజధానిగా, కర్నూలు న్యాయ రాజధానిగా ఏర్పాటు చేయాలని భావించారని ఆదోని వైసీపీ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. కానీ టీడీపీ నాయకులు వికేంద్రీకరణను అడ్డుకోవాలన్న తలంపుతో అమరావతి రైతులను రెచ్చగొడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతకు భంగం కలిగిస్తున్నారన్నారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం అభివృద్ధిలో చాలా వెనకబడి ఉన్నదని, ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కర్నూలును న్యాయ రాజధానిగా ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉన్నదన్నారు. కర్నూలును న్యాయ రాజధానిగా ఏర్పాటు చేయాలనే ఆశయంతో రాయలసీమలోని మేధావులు, న్యాయవాదులు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు, కార్మికులు, కర్షకులు, వాణిజ్య వర్గాలు, ఉద్యోగ సంఘాలు పోరాటానికి కలిసి రావాలని పిలుపునిచ్చారు.

# కోడుమూరు ఎమ్మెల్యేకు సన్మానం

**గూడూరు, నవంబర్ 1 (ప్రభాతవార్త)ః** కోడుమూరు శాసన సభ్యుడు జరదొడ్డి సుధాకర్‌కు మంగళవారం గూడూరులో నగర పంచాయతీ వైఎస్‌చైర్మన్ అస్లాం,19వ వార్డు కౌన్సిలర్ ఖలీల్ భాషలు సన్మానం చేశారు. గూడూరు నగర పంచాతీలోని తూర్పు బిసి కాలనీలో 33 కెవి కరెంట్ లైన్ కాలనలోని ఇళ్లకు ఇబ్బందులకు గురి చేయడంతో ఈ 33 కెకి కరెంట్ లైన్ తొలగించాలని స్థానిక ప్రజలు నగర పంచాయతీ వైఎస్ చైర్మన్ అస్లాం, కౌన్సిలర్ దృష్టికి తీసుకుపోయారు. ఈసమస్యపై స్థానిక ప్రజాప్రనిధులు స్పందించి కోడుమూరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే తన నిధులతో ప్రజలకు ఇబ్బందులు కల్గిస్తున్న కరెంట్ తీగలగించి వాటిని కాలనీ శివారులో వేసుకోవాలని స్థానిక ట్రాన్స్‌కో అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ మదార్‌భాష,కండెక్టర్ మిన్నల్లా, అబ్దుల్ ఖాద్రీ,పింజరిభాష,అవీద్‌భాష పాల్గొన్నారు.

# మహిళ పై దాడి కేసు నమోదు

**బేతంచెర్ల,నవంబర్1,ప్రభాతవార్త:** పట్టణంలోని వడ్డెపేటకు చెందిన చల్లా సుబ్బమ్మ పై తన సమీప బంధువైన దండగల రాజు దాడి చేశాడని బాధితురాలి ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదుచేసినట్లు ఏఎస్ఐ లింగమయ్య తెలిపారు.ఇంటి గోడ విషయంలో గొడవపడి నానా దుర్భషలాడి తన పై దాడి చేశాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

# వెంకాయపల్లె ఎల్లమ్మ అమ్మవారికి వెండి కుంకుమ బరిణెలు బహుకరణ



**కర్నూలురూరల్,నవంబ ర్1,ప్రభాతవార్త:** కర్నూలు మండలంలోని వెంకాయపల్లె గ్రామ సమీపాన వెలసిన వెంకాయపల్లె ఎల్లమ్మ అమ్మ వారికి మంగళవారం నంద్యాల పట్టణానికి చెందిన చిన్న ఎల్ల నారాయణ అనే భక్తుడు రూ.5వేలు విలువ చేసే రెండు వెండి కుంకుమ బరిణెలు విరాళంగా అందించారు.ఈ మేరకు వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్ బేతం కృష్ణుడు,ఆలయ ఈవో సీతారామిరెడ్డిల సమక్షంలో కుంకుమ బరిణెలను దాత అందజేశారు.అనంతరం దాత నారాయణ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కృష్ణయ్యను విమర్శించే స్థాయి ఎవరికి లేదు..

**ఎమ్మిగనూరు క్రైం నవంబర్ 01 ప్రభాతవార్త:** బీసి ఉద్యమనేత ఆర్ కృష్ణయ్యను విమర్శిచే స్థాయి ఎవరికి లేదని, బీసిల అభివృద్ధి కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నేత అని బీసి,ఎస్సీ,ఎస్టీ మైనార్టీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జి.నరసన్న యాదవ్ ఆరోపించారు. మంగళవారం ఆయన కర్నూలు నగరం బిజి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాలుగు దశాబ్ద కాలంగా బీసిల కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న ఆర్.కృష్ణయ్యను విమర్శించే స్థాయి ఎవరికి లేదని ఆయన పోరాట ఫలితంగానే బీసిలకు న్యాయం జరిగిందని బీసి విద్యార్థులకు హాస్టల్స్, ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకం కోసం పోరాట ఫలితంగానే వచ్చాయని బీసిల కోసం చేస్తున్న పోరాటాలు గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆయనను రాజ్యసభకు పంపితే కొంతమంది నేతలు ఆయనపై విమర్శలు చేయడం దుర్మార్గమన్నారు. కృష్ణయ్యను విమర్శించే స్థాయి ఎవరికి లేదని కొంతమంది నేతలు ఆయన ఫోటో పెట్టుకొని నాయకులుగా చలామణి అవుతూ ఆయనపై పోరాటం చేస్తామని చెప్పడం సిగ్గుచేటని, ఇటువంటి వారికి ప్రజలే తగిన బుద్ది చెబుతారని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, వెంకటేష్, ఈశ్వర్ యాదవ్, రంగ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టి విద్యార్థినీ,విద్యార్థులు స్కాలరుషిప్పులను సద్వినియోగం చేసుకోండి

**కోవెలకుంట్ల,నవంబరు 1,ప్రభాతవార్త :** మన రాష్ట్ర ప్రభుత్వం మైనార్టి విద్యార్థినీ విద్యార్థులకు అందించే స్కాలరు షిప్పులను సద్వినియోగము చేసుకోవాలని ఉమ్మడి కర్నూలు జిల్లా మైనార్టి అదికారి మహబూబ్ భాష కోరారు.సోమవారము కోవెలకుంట్ల పట్ట ణంలోని ప్రగతి పబ్లిక్ స్కూలు నందు మైనార్టివిద్యార్థినీ విద్యార్థులకు స్కాలరుషిప్‌లపై అవగాహణ కార్యక్రమంల నిర్వహించారు. ఈసందర్భముగా మైనార్టిఅదికారి మహబూబ్ భాష మాట్లాడుతూ మైనార్టిల కోసం మన ప్రభుత్వం ప్రీమెట్రిక్ స్కాలరు స్కీం ఫర్ మైనార్టి కింద 1నుండి5,6 నుండి 10వరకు తల్లిదండ్రుల వార్షి అదాయమును బట్టి రూ 1000, రూ 5000, అందిస్తుందని చెప్పా రు వీటిని అందించాలంటే కుటుంబ అదాయం కేవలము రూ లక్ష మాత్రమే ఉండాలని చెప్పారు. వీటిని మీరంతా సద్వినియోగము చేసుకుని జీవితముతో ఉన్నత శిఖరాలు అదిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పబ్లిక్ స్కూలు కరస్పాడెంట్ యస్ఎ గఫూర్ పట్టణంలోని అన్ని పాఠశాలల మైనార్టి విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# గనులకు ఎన్‌వోసీ ఇవ్వకూడదు

**బనగానపల్లె, నవంబర్ 1, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ రామకృష్ణకు మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు కేడం సుబ్బరాయుడు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బనగానపల్లె మండల పరిధిలోని జోలాపురం గ్రామం వద్ద అక్రమంగా చేస్తున్న మైనింగ్ వల్ల



తహసీల్దార్ రామకృష్ణకు వినతిపత్రం ఇస్తున్న కేడం సుబ్బరాయుడు

ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని ఆ సుద్దరాయి పౌడర్ గనులకు అనుమతులు ఇవ్వొద్దంటూ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు కేడం సుబ్బరాయుడు తహసీల్దార్‌కు విన్నవించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జోలాపురం గ్రామ పరిధిలోని క్రిష్ణగిరి పొలిమేరలోని సర్వేనంబర్ 148/2ఏ లో ఉన్న మూడు ఎకరాలలో ఓ వ్యక్తి అక్రమ మైనింగ్ చేస్తూ సుద్దరాయి పౌడర్‌ను వెలికితీసి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని అయితే తాము ఈ విషయమై గతంలో ధర్నాలు చేపట్టి మైనింగ్ జరగకుండా నిలుపుదల చేయించామని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం సదరు మైనింగ్‌దారుడు ఆ లీజును పునరుద్దరించుకునేందుకు తహసీల్దార్ కార్యాలయం చుట్టు తిరుగుతున్నాడని రెవెన్యూ అధికారులు మైనింగ్ చేసుకునేందుకు ఎన్‌వోసీ ఇస్తే సదరు వ్యక్తి తిరిగి మైనింగ్ ప్రారంభిస్తాడని ఆయన అన్నారు.దీంతో జోలాపురం గ్రామ ప్రజలకు వాయు కాలుష్యం వల్ల ప్రజలు కంటి జబ్బులు,గుండె జబ్బులు,క్యాన్సర్,ఊపిరితిత్తుల వ్యాధులతో రోగాల బారిన పడి చనిపోయే ప్రమాదం ఉందన్నారు.అలాగే రైతులకు పంటలు పండకుండా సుద్ద పౌడర్ వల్ల వచ్చు దుమ్ము,ధూళి పంటల పై పడడంతో రైతుల పంటలు పండడంలేదని అక్కడి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలియజేశారు.కనుక రెవెన్యూ అధికారులు సదరు వ్యక్తికి ఎన్‌వోసీ ఇవ్వకూడదని ఆయన కోరారు.ఒకవేళ ఎన్‌వోసీ ఇస్తే దీని పై పెద్దఎత్తున ఆందోళన చర్యలు చేపట్టి కోర్టుకు కూడా వెళ్తామని ఆయన తెలియజేశారు.అక్కడ మైనింగ్ చేస్తున్న వ్యక్తి గతంలో దద్దణాల చెరువు నింపేందుకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన పైప్‌లైన్‌ను పగులగొట్టారని దీని పై కూడా పోరాటం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఎటువంటి పరిస్థితుల్లోను రెవెన్యూ అధికారులు ఎన్‌వోసీ ఇవ్వకూడదని కేడం సుబ్బరాయుడు కోరారు.ఈ కార్యక్రమంలో భాస్కర్,మహేష్,ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం

**ఆదోని రూరల్,నవంబరు 1,ప్రభాతవార్త :** ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ గీతావాణి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి జనార్ధన్,పంచాయతీ కార్యదర్శి నాగరాజు,చంద్ర,వీరభద్రస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరు ఓటరు నమోదు చేసుకోండి

**చిప్పగిరి,నవంబరు 1,ప్రభాతవార్త :** మండలంలో గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన ప్రతిఒక్కరు గ్రాడ్యుయేట్ ఓటు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఎంపిపి జూటూరు హేమలత, వైసిపి యువనేత జూటూరు మారయ్యలు తెలిపారు. మంగళవారం మండల కార్యాలయంలో ఎంపిపి జూటూరు హేమలత ఆద్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపిపి హేమలత మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గ్రామాల్లో గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారితో ఓటు నమోదు ప్రక్రియను పూర్తి చేసేలా కృషి చేయాలని తెలిపారు. ఓటు నమోదు నవంబరు 7న చివరి తేదీ కావడంతో గ్రామాల్లో అవగాహన కల్పించి ఓటు నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ సుధాకర్‌రాజు,ఈఓఆర్‌డి సంజన్న,డేగులహాల్ సర్పంచ్ నీలకంఠ,పంచాయతీ కార్యదర్శులు నగభూషణం,బాలన్న,నరేంద్ర,సిసింద్రీ, సుధీర్,సురేంద్ర,నరసింహులు,రామాంజనేయులు,వైసిపి నాయకులు లాల్‌స్వామి,నారాయణస్వామి,చంద్రన్న,మురళి,రాజు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

**ఆస్పరి,నవంబరు 1,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ములుగుందం గ్రామ పంచాయతీలో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించి తక్షణమే డ్రైనేజీ పూడికతీత పనులు చేపట్టాలని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్,సహాయ కార్యదర్శి దస్తగిరిలు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సచివాలయ కేంద్రం వద్ద ఏఐవైఎఫ్ ఆద్వర్యంలో గ్రామంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ప్రధాన డ్రైనేజీ వ్యవస్థ అస్థవ్యస్థంగా తయారై మురుగునీరు పారుదల లేక ఎక్కడ మురుగు అక్కడే నిలబడి దోమలకు నిలయంగా మారిందన్నారు. దీంతో అంటువ్యాధులు వ్యాప్తి చెందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నేళ్లుగా ప్రధాన డ్రైనేజీలు పూడికతీత పనులు చేపట్టకపోవడంతో చెత్తాచెదారంతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతుందని ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మురుగునీరు, వర్షపునీరు పారుదల కాక గ్రామంలో పలురోడ్లు జలమయమవుతాయని విమరి శించారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి మురికి నీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. ములుగుందం నుండి పలకూరబండ గ్రామానికి రవాణా సౌకర్యం లేక ప్రజలు,రైతులు,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే పలకూరబండ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి దివ్యశ్రీకి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు నరసింహులు,శివ,ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



అధికారులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ అభిషేక్

**కౌతాళం, నవంబర్01, ప్రభాతవార్త ;** కౌతాళం మండలం లోని తోవి గ్రామంని సచివాలయాన్ని మంగళవారం ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, సచివాలయం సిబ్బంది సేవలపై ఆరా తీశారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకే అందించాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈయన వెంట తహసీల్దార్ చంద్రశేఖర్‌వర్మ, ఎంపీడీఓ జగన్‌మోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## ప్రమాదవశాత్తు రైలు నుంచి కింద పడి యువకుడు మృతి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

**ఆదోనిలీగల్, నవంబర్01, ప్రభాతవార్త ;** మంత్రాలయం-ఐరన్‌గల్ రైల్వేస్టేషన్ మధ్యలో కి.మీ. నం.534/27-29 వద్ద ఎన్.దీపక్(20) అనే యువకుడు రైలు నుంచి అర్ధరాత్రి 12;35 గంటల సమయంలో కింద పడి మృతిచెందాడని రైలే ్వ పోలీసులు తెలిపారు. మేరకు రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. బసవ ఎక్స్‌ప్రెస్ రైలు నం. 17308 రైలు నుంచి కింద పడి మృతిచెందాడని, మృతుడిది కర్ణాటక రాష్ట్రం మైసూరు జిల్లా తొండవడి గ్రామం అని చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తున్నట్లు చెప్పారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు చెప్పారు.

## ఆదోని డీయస్పీకి ఉత్తమసేవా పురస్కారం



ఆదోని డీయస్పీ వినోద్‌కుమార్

**ఆదోనిటౌన్, నవంబర్ 01, ప్రభాతవార్త ;** ఆదోని డీయస్పీ వినోద్‌కుమార్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పురస్కారం అవార్డుకు ఎంపిక చేసినట్లు రాష్ట్ర పోలీసు శాఖ ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర పోలీసుశాఖ డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోస్సవం సందర్భంగా అవార్డును ప్రకటించినట్లు అధికారులు తెలిపారు. ఆదోని డివిజన్‌లో అనేక ప్రాంతాల్లో పనిచేసిన డీయస్పీ వినోద్‌కుమార్‌కు రాష్ట్రస్థాయి ఉత్తమ పురస్కారం అవార్డు రావడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆదోని పట్టణంలో ఎస్‌గానూ, సీఐగానూ, డీయస్పీగానూ అనేక రకాల సేవలు అందించారని ప్రజలు కొనియాడారు. విధి నిర్వహణలో ఆయనకు ఆయనే సాటి అని, కేసులను చేధించడంలోనూ, ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు డీయస్పీ కృషి చేస్తున్నారని ఆయన సేవలను కొనియాడారు. అవార్డు రావడం పట్ల పోలీసుశాఖ అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

## నేడు అంతర్జాతీయ సంతానోత్పత్తి దినోత్సవం



**కర్నూలు న్యూసిటీ,వంబరు 1,ప్రభాతవార్త :** ఈ సృష్టిలో అత్యంత అద్భుతమైనది అమ్మ ప్రేమ..ఇది వెలకట్టలేనిది..కానీ ఆ అమ్మ ప్రేమను నోచుకోవడానికి ఎంతోమంది స్త్రీలు తల్లడిల్లుతున్నారు. అమ్మ అనే పిలుపు కోసం ఎంతో మంది వైద్యుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ప్రతి ఏడాది నవంబరు 2వ తేదీన సంతానోత్పత్తి దినోత్సవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డా కుసుమ పలు అంశాలు వెల్లడించారు. ఇటీవల కాలంలో చూస్తున్న నివేదికల ప్రకారం గత కొన్ని సంవత్సరాల్లో వృధ్యత్వం ప్రధానంగా పెరుగుతోందని ఆమె తెలిపారు. ఈ రోజుల్లో సంతానోత్పత్తి క్లినిక్లను సందర్శించే రోగుల సంఖ్య భారీగా పెరుగుతోందన్నారు. ప్రధానంగా యువతరంలో మానసిక ఒత్తిడి,ఆందోళన, ఆహారపు అలవాట్లు ఇత్యాదివి సంతానం లేమికి ముఖ్యమైన అంశంగా మారుతోందన్నారు. పని సమయంలో ఒడిదుడుకులు కెరీర్ పరంగా పోటీ, తరచుగా ఒత్తిడి స్థాయి పెరుగుదల అనారోగ్య సమస్యలకు దారితీయడంతో మగవారిలో స్పెర్ మ్ గణనలు తగ్గి ఆడవారిలో గర్భం ధరిచే అవకాశాలు సన్నగిల్లుతున్నాయన్నారు. జీవనశైలిలో విపరీతమైన మార్పులు గర్భం ధరించలేకపోవడానికి మరో కారణమని ఆమె పేర్కొన్నారు. స్త్రీ పురుషులలో ధూమపానం,మద్యపానం పెరుగుదల కారణంగా టెస్టోస్టిరాన్,ఈస్ట్రోజెన్ తక్కువ స్థాయిలకు దారి తీస్తుందన్నారు. పెరుగుతున్న పని ఒత్తిడి సమయం పాలన లేకపోవడం నిద్ర లేమి తదితర అంశాలు సంతానానికి ఆటంకంగా మారుతున్నాయి. సమతుల్య ఆహారంలోపంతో పురుషులు ఎక్కువ కాలం స్పెర్మ్‌ను ఉత్పత్తి చేయలేకపో వడం, 35ఏళ్ల దాటిన మహిళలకు గర్భం ధరించడం కొంచెం కష్టతరంగా మారుతుండడంతో ప్రతి ఏటా నవంబరు 2న సంతానోత్పత్తి దినంగా నిర్వహించి అవగాహన కల్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## ఆస్తి కోసం తండ్రి పై తనయుడి దాడి - కేసు నమోదు

**బేతంచెర్ల,నవంబర్1,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రహిమాన్‌పురం గ్రామంలో ఆస్తి కోసం కురువ నాగన్న అనే వ్యక్తి పై అతని తనయుడు కురువ సుధాకర్ దాడి చేశాడని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదుచేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ బి.వి.రమణ తెలిపారు.వివరాల మేరకు తండ్రి పేరు మీద ఉన్న ఆస్తిని తన వాటా రూపంలో పంచి ఇవ్వాలని గొడవకు దిగాడు.ఇద్దరు కుమారులకు తన మరణానంతరం పంచుకోవాలని సూచించగా కోపగించుకున్న సుధాకర్ అతని మామ లక్ష్మయ్య,సడ్డకుడు మహేష్‌లు దాడిచేసి గాయపరిచారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నట్లు హెడ్‌కానిస్టేబుల్ పేర్కొన్నారు.

## పేదలందరికీ సంక్షేమ పథకాలు ; ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

**కౌతాళం, నవంబర్ 01, ప్రభాతవార్త ;** పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. అర్హులైన పేదలకు ఇంటి వద్దకే వివిధ సంక్షేమ పథకాల కింద లబ్ధి పందుతున్నారన్నారు. 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని తిప్పలదొడ్డి గ్రామంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వార్డు, సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందిస్తున్నారన్నారు. వార్డుల్లో తాగునీటి సరఫరా, మురుగు కాలువలు, రోడ్లు, వీధి దీపాలు, హై ఓల్టేజీ సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకొస్తే త్వరలోనే పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. అవినీతిరహిత రాష్ట్రంగా మార్చేందుకు గానూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందేవారికి వారి ఖాతాల్లోనే నేరుగా నగదును జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నూతన పద్ధతులతో ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఎన్నికలు పాదయాత్రలో ఇచ్చిన హామీలను నేటికీ వందశాతం అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో వర్షాలు కురవక రైతులు కరువు కాటకాలతో ఇబ్బందులు పడేవారన్నారు. అయితే నేడు వర్షాలు సంవృద్ధిగా కురుస్తున్నాయని, పంటలు బాగా పండుతున్నాయని, రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తోందన్నారు. రైతులను అన్నివిధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. పేదల కోసం ప్రత్యేకంగా జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి స్థలాలు, ఇళ్లను మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నాగరాజుగౌడ్, ఆత్రేగౌడ్, సుబ్బరాజు, కౌతాళం సర్పంచ్ పాల్దఇనకర్, శివరామ్, రామన్నగౌడ్, సమాద్, ఉప సర్పంచ్ తిక్కయ్య, అన్నిశాకల అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం ; ఎమ్మెల్యే



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

**ఆదోనిలీగల్, నవంబర్01, ప్రభాతవార్త ;** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. అర్హులైన పేదలకు ఇంటి వద్దకే వివిధ సంక్షేమ పథకాల కింద లబ్ధి పందుతున్నారన్నారు. 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా మంగళవారం బావూజీపేటలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వార్డు, సచివాలయాల్లో పనిచేసు ఉద్యోగులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందిస్తున్నారన్నారు. వార్డుల్లో తాగునీటి సరఫరా, మురుగు కాలువలు, రోడ్లు, వీధి దీపాలు, హై ఓల్టేజీ సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకొస్తే త్వరలోనే పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. అవినీతిరహిత రాష్ట్రంగా మార్చేందుకు గానూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందేవారికి వారి ఖాతాల్లోనే నేరుగా నగదును జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నూతన పద్ధతులతో ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఎన్నికలు పాదయాత్రలో ఇచ్చిన హామీలను నేటికి వందశాతం అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో వర్షాలు కురవక రైతులు కరువు కాటకాలతో ఇబ్బందులు పడేవారన్నారు. అయితే నేడు వర్షాలు సంవృద్ధిగా కురుస్తున్నాయని, పంటలు బాగా పండుతున్నాయని, రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తోందన్నారు. రైతులను అన్నివిధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. పేదల కోసం ప్రత్యేకంగా జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి స్థలాలు, ఇళ్లను మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ డా.మధుసూదన్, వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు దేవా, మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, రేణుక, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ తిమ్మప్ప, మురళీరెడ్డి, కౌన్సిలర్లు, ఇన్‌చార్జి సురేష్‌కిషోర్, దుర్గప్ప, బీటీ లక్ష్మన్న, వి.కె.వెంకటేష్, తాయన్న, మలేకర్ గోవిందు, నాగరాజు, సింహం నాగేంద్ర, రమేష్‌యాదవ్, దస్తగిరి, జైపాల్, ఆనంద్, లక్ష్మినారాయణ, అంజి, రఘు, మిలిటరీ ఆంజనేయ, సుధాకర్, విజయ్, ఆబు వెంకటేష్, దుర్గప్ప తదితరులు పాల్గొన్నారు.

## రూ.92 లక్షలతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అభివృద్ధి పనులు



అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

**నందికొట్కూరు,నవంబర్ 1,ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.92 లక్షలతో చేపట్టే అభివృద్ది పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అంధిస్తామని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు-నేడు ఫేస్-2 కింద మంజూరు అయిన నిధులతో కళాశాలలో అన్ని వసతులు సమకూర్చుకోవచ్చని, అభివృద్ధి పనులను సంభంధిత అధికారులు నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షించాలని ఎమ్మెల్యే తెలిపారు. కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోమాన్‌రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తు నాడు-నేడు కింద నిధులు ఇస్తూ అన్ని హంగులు కల్పిస్తున్నారని కావున విద్యార్థులు మంచి క్రమ శిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు సాధించాలని ఆయన విద్యార్థులకు తెలిపారు. భూమి పూజ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు కళాశాల ప్రిన్సిపల్ షేక్‌శావలి, అధ్యాపకులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజశేఖర్‌బాబు, యం.డి.ఓ.శోభారాణి, ఈఓఆర్డీ సుబ్రమణ్యంశర్మ, సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉశేనయ్య, రాష్ట్ర ఉర్దు అకాడమీ డైరెక్టర్ అబ్దుల్‌షుకూర్, కౌన్సిలర్లు జాకీర్‌హుశ్శేన్, ధర్మారెడ్డి, డి.ఇ. ఈశ్వరయ్య, ఏ.ఇ.రమేష్, పట్టణ సి.ఐ. విజయబాస్కర్, వైకాపా నాయకులు తమ్మడపల్లి విక్టర్‌బాబు, రిటైర్డ్ ఎస్పై జాన్, డాక్టర్.వనజ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పొట్టి శ్రీరాములుకు టిడిపి ఘన నివాళి





మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూలు న్యూసిటీ, నవంబర్ 01, ప్రభాతవార్త :** రాష్ట్ర అవతరణ దినోత్సవంను పురస్కరించుకుని టిడిపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి టిజి భరత్‌ఆధ్వర్యంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు.అనంతరం మీడియాతో వారు మాట్లాడారు. మ్మడి మద్రాస్ రాష్ట్రంలోని తెలుగు వారి పట్ల చూపుతున్నవివక్షను చూసి చలించిన కీ.శే.పొట్టిశ్రీరాములు తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరుతూ కేంద్రానికిలేఖలు రాసి డిమాండ్ చేశారని తెలిపారు. కానీ అప్పటి కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో 1952 అక్టోబర్19న ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారన్నారు. 56 రోజుల పాటు దీక్ష కొనసాగించి చివరికి తన ప్రాణాలను రాష్ట్రం కోసం త్యాగం చేశారన్నారు. ఆయన మరణంతో కేంద్రం దిగివచ్చి తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రంప్రకటించిందన్నారు. మొట్ట మొదట 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రా ష్ట్రం అవతరించగా 1953 నవంబర్ 1న హైదరాబాద్ రాష్ట్రం విలీనంతో ఆంధ్రప్రదేశ్‌గా మారిందన్నారు. కొందరి త్యాగ ఫలితంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌ను కొందరు స్వార్థ పరుల మూలంగా 2 ముక్కలుగా చేశారన్నారు. అవశేష ఆం ధ్రప్రదేశ్‌ను కూడా ప్రస్తుత సిఎం మూడు రాజధానుల పేరుతోముఖ్కలు చేయడానికి పూనుకున్నారన్నారు. దీనిని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులుకె.నాగేంద్రకుమార్, సోమిశెట్టినవీన్, పోతురాజు, రవి, పి.హనుమంతు చౌదరి, సనా నర్సింహులు, సముద్రాల శ్రీధర్, మాజీ కార్పొరేటర్ రామాంజనేయులు, మంచాల కట్ట భాస్కర్‌రెడ్డి, చంద్రకళాబాయి పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో కిరాణ దుకాణం బూడిదపాలు..



అగ్నికి ఆహుతైన దుకాణం..

**జుమ్మలదిన్నె(కోసిగి), నవంబరు 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని జుమ్మలదిన్నె గ్రామంలో ఇంటి ఆవరణంలో దుకాణం నిర్వహిస్తున్న వెంకటస్వామి అనే వ్యక్తికి చెందిన కిరణా దుకాణం అకస్మత్తుగా ప్రమాదవశత్తు అగ్నికి ఆహుతి కాగా, అందులోని నలుగురికి తీవ్ర గాయాలు అయిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది.. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామంలో ఆంజినేయస్వామి దేవాలయం సమీపంలో నివాసముంటున్న వెంకటస్వామి తన ఇంటి ఆవరణంలోనే గత కొన్ని ఏళ్లుగా కిరాణ దుకాణంతో పాటు అక్కడే పెట్రోలు, డీజల్‌ను కూడా విక్రయిస్తున్నాడు.. కాగా మంగళవారం ఉదయం ఇంట్లో, అలాగే దుకాణంలో దేవుడికి పూజలు చేసే సందర్భంగా దీపారాధనకు సంబందించిన ప్రమిదలను వెలిగించడం జరిగింది..అయితే ఈ దీపారాధనకు చెందిన ప్రమిదలు కిందపడిపోగ అక్కడే సమీపంలో ఉన్న పెట్రోల్, డీజల్‌కు అంటుకున్నాయి.. దీంతో ఒక్కసారిగా దుకాణం భగ్గుమంది.. ఇందులో ఉంటున్న వ్యాపారి వెంకటస్వామి, తన కుమారుడు మర్రిస్వామిలకు అగ్ని జ్వాలలు తగలి వారికి తీవ్రగాయాలు అయ్యాయి.. అలాగే దుకాణం కోసం వచ్చిన వ్యక్తికి కూడా మంటలు తగలడంతో అతని కూడా గాయాల పాలయ్యాడు.. అంతేకాక దుకాణం మొత్తం బూడిద పాలు కాగా పక్కనే నిలిపిన మోటర్‌సైకిల్ సైతం అగ్నికి ఆహుతి అయింది..సుమారు రూ.10 లక్షల మేరకు నష్టం వాటిల్లినట్లు బాదితుడు తెలిపాడు. విషయం పై అధికారులకు తెలుపగా సమాచారం అందుకున్న 108 అంబులెన్సు గ్రామానికి చేరుకుని గాయపడిన క్షతగాతులను చికిత్స నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..

## రైతుభరోసా కేంద్రం,విలేజ్ హెల్త్ సెంటర్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే



**పత్తికొండ,నవంబర్1,ప్రభాత వార్త:** పత్తికొండ పట్టణంలోని 3వ సచివాలయం పరిధిలో రైతుభరోసా కేంద్రం,విలేజ్ హెల్త్ సెంటర్‌లను పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంటల సాగుల,ఏయే కాలాల్లో ఏయే పంటలు సాగు చేయాలి,పంటల నమోదు,పంట నష్టపరిహా రం,పంటల బీమా తదితర సేవలతోపాట, మరిన్ని సేవలను అందించేందుకు రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు.అలాగే పట్టణ,గ్రామాల ప్రజల ఆరోగ్యం కోసం సలహా లు,సూచనలు ఇచ్చేందుకు,ప్రథమ చికిత్సలను అందించేందుకు విలేజ్ హెల్త్ సెంటర్లను ప్రజ లకు అందుబాటులో ఉండే విధంగా విలేజ్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేసిందన్నారు.రైతుల శ్రేయస్సు కోసం,ప్రజల మెరుగైన ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నరన్నారు.ఈ కేంద్రాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చించి వాటి నిర్మాణం చేపడుతుందని ఆమె పేర్కొన్నారు.హెల్త్ సెంటర్‌ను రూ.17.50లక్షలతో నిర్మించిడం జరిగిందని అలాగే రైతుభరోసా కేంద్ర భవనం రూ.21.80లక్షలతో నిర్మించడం జరిగిందని ఆమె తెలిపారు. ఎంపిపి నారాయణదాస్,సర్పంచ్ కొమ్ము దీపిక,పంచాయతీరాజ్ డీఈ శేషయ్య,ఏఈ వెంకటేష్,కాంట్రాక్టర్ దశరదారామిరెడ్డి,వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



పంటలను పరిశీలిస్తున్న టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి

**కౌతాళం, నవంబర్01, ప్రభాతవార్త ;** అధిక వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవలాని టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని గోతులదొడ్డి గ్రామంలో మండలకన్వీనర్ గోతులదొడ్డి ఉలిగయ్య ఆధ్వర్యంలో వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. రాష్ట్రంలో తుగ్లక్ పాలన వల్ల రైతులు, ప్రజలు, చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులకు టీడీపీతోనే ఆనందం అని చెప్పారు. భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటలు, నకిలీ విత్తనాలు వల్ల రైతులు నష్టపోయారన్నారు. ప్రభుత్వం మాత్రం రైతులను ఆదుకునేందుకు ముందుకు రాకపోవడం బాధాకరమన్నారు. వైసీపీ ప్రభుత్వం, నాయకులు పట్టించుకోకుండా రైతులను నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్పగౌడ్ మాట్లాడుతూ నష్టపోయిన రైతులనుదుకోవాలని, నష్టపరిహారం అందించాలన్నారు. రైతులకు న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, తెలుగుదేశం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతిరాజు, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్‌నాయుడు, సతీష్‌నాయుడు, కురుగోడు, చంద్ర, డాక్టర్ రాజాంద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటోలకు టాప్ నెంబర్లు తప్పని సరి -సి.ఐ.



**నందికొట్కూరు,నవంబర్ 1,ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని అన్ని రకాల ఆటోల కు టాప్ నెంబర్లు తప్పని సరిగా వేయించుకోవాలని దాని వలన చాల ఉపయో గాలు ఉన్నాయని పట్టణ సి.ఐ.విజయబాస్కర్ అన్నారు. మంగళవారం స్తానిక జైకిసాన్ పార్కు నందు పోలీసుల ఆధ్వర్యంలో ఆటో కార్మీకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా సి.ఐ.మాట్లాడుతు ఆటో కార్మీకులు అన్ని ప్రాంతాలలో సీరియల్ నెంబర్ స్టిక్కరింగును వేలాది ఆటోలకు వేయిం చుకున్నారని దీని వలన ప్రమాదాలు జరిగిన సందర్బాన్ని తెలియజేస్తారన్నారు. కావున ఈ ప్రాంతంలో ఉన్న ప్రతి ఆటో డ్రైవర్ టాప్ నెంబరు వేయించుకొని నిభందనలు పాటించాలని, ఎక్కడ ఏమూలకు ప్రమాదం జరిగిన ఈ టాప్ నెంబర్ల గుర్తించ వచ్చునన్నారు. 10 రోజుల పాటు స్తానిక పోలీసు స్టేషన్‌లో టాప్ నెంబరు వేయించుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఎవరైన నిభంధనలు పాటించకుండా వ్యవస్థలో నడిపితే జరిమానా తప్పదని అలాగే మద్యానికి దూరంగా ఉండాలని, లైసెన్స్ లేని వారికి పోలీసులు లైసెన్స్ ఇప్పిస్తారని, 18 ఏళ్ళ లోపు ఉన్నవారు ఎవరు కూడా ఆటో నడపరాదన్నారు. ఎస్.ఐ. ఎన్.వి.రమణ, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు వి.రఘు రాంమూర్తి, జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## వైకాపాతోనే అభివృద్ధి సాధ్యం..

:-రూ.33 లక్షలతో సిసిరోడ్డు నిర్మాణానికి భూమిపూజ..



**కోసిగి, నవంబరు 1, ప్రభాతవార్త :** వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో పలు అభివృద్ధి జరుగుతున్నాయి.. ఇందులో భాగంగా కోసిగి గ్రామంలో కూడా అభివృద్ధి పనులు చురుకుగా కొనసాగుతున్నాయని వైకాపా మండల ఇంచార్జ్, వ్యవసాయ మండలి అధ్యక్షులు మురళీమోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం కోసిగిలోని దొరల చావడి నుండి ఊరి వాకిళి వరకు వేస్తున్న పనులకు సంబందించి మురళీమోహన్‌రెడ్డి భూమిపూజ చేసారు.. ఎంపీపీ లవకుశ ఈరన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గంలోని కోసిగి మండలాన్ని ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి తీసుకొస్తున్నాడన్నారు.. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఎంఎల్ఎ తనయుడు, రాష్ట్ర యువజన నాయకులు ధరణీధర్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఈ సిసి రోడ్డును వేయడం జరుగుతుందన్నారు.. వైకాపాతోనే అభివృద్ధి సాధ్యమని, ఇందుకు కోసిగి మండలమే నిదర్శనమన్నారు.. అలాగే కోసిగి గ్రామంలోని అన్ని వీధుల్లో కూడా సిసి రోడ్లు, డ్రైనేజీలు వేసి ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు.. ప్రస్తుతం ఈ నిధులతో మరో రెండు రోడ్లను వేస్తున్నట్లు,, పోలీసు స్టేషన్ నుండి దొరల చావడి వరకు, అలాగే దొదల చావడి నుండి మాజీ సర్పంచ్ యల్లయ్య ఇంటి వరకు కూడా సీసీ రోడ్డును వేయడం జరుగుతుందన్నారు.. అనంతరం నిర్మాణానికి సంబందించి పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇల్లూరి ఆదినారాయణశెట్టి, సింగల్‌విండో అధ్యక్షులు మఠం మహంతేష్, సీనియర్ నాయకులు నాడిగేని నరసింహులు, మాణిక్యరాజు, మాజీ జెడ్‌పిటిసి మంగమ్మ, నాడిగేని నాగరాజు, జగదీష్‌స్వామి, హోలగుంద కోసిగయ్య, వజ్రాణి వెంకటేశ్వర్లు, మండల ఇంజనీరు యుగంధర్‌రెడ్డి, కాంట్రాక్టర్ బసిరెడ్డి, వార్డు సభ్యులు కురువ రాముడు, త్రిపురసుందరిదేవి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## నిబంధనలకు విరుద్ధంగా వాడుతున్న 24గ్యాస్ సిలిండర్లు సీజ్



హోటల్,చికెన్ షాపులలో తనీఖీ చేసిన సివిల్ సప్లై డిప్యూటి తహాశీల్దార్

**గోనెగండ్ల నవంబరు 1 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని హోటల్,చికెన్ సెంటర్లలో ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల తనిఖీ చేసిన సివిల్ సప్లై డిప్యూటి తహాశీల్దార్ నవీన్ కుమార్.మంగళవారం ఆకస్మికంగా తనీఖీ చేసిన అధికారులు దాదాపు 24 ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లను ఆయన సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహాలకు వాడే సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వాడకూడదని అన్నారు. హోటల్,చికెన్ సెంటర్‌లలో 19.5 కేజీల సిలిండర్లను ఇస్తున్నారు.గృహాలకు వాడే సిలిండర్లను ప్రభుత్వం సబ్సీడీ కింద అందజేస్తుదన్నారు,ఇలాంటి సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వాడుతున్నారని అన్నారు.వాణిజ్య అవసరాలకు వడే 19.5 కేజీల సిలిండర్లను తీసుకోవాచ్చునని తెలిపారు.సీజ్ చేసిన సిలిండర్లు నియోగదారులు జాయింట్ కలెక్టర్‌ను సప్రందించాలని వారు కోరారు.గృహలకు వాడే సిలిండర్లు వాణిజ్య అవసరాలకు వాడుకుడదని ఆయన హెచ్చరించారు.

## రాయలసీమలో రెండో రాజధానిని ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

**ఆదోనిటౌన్, నవంబర్01, ప్రభాతవార్త ;** రాయలసీమలో రెండో రాజధానిని ఏర్పాటు చేయాలని ఆదోని జిల్లా సాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పొట్టి శ్రీరాములు సర్కిల్ వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదోని జిల్లా సాధనసమితి నాయకులు నాగరాజు, ఆదోని మాజీ ఎంఎల్‌ఏ ప్రకాష్‌జైన్, ప్రింటింగ్ ప్రెస్ శ్రీనివాసులు, యువరాజ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం శ్రీ బాగ్ ఒప్పందాన్ని గౌరవిస్తే కర్నూలులో హైకోర్టు,రాయలసీమలో రెండో రాజధాని ఏర్పాటు చేయాలన్నారు. నవంబర్ 1 వద్దు అక్టోర్ 1 ముందు అని నినాదాలు చేశారు. కృష్ణ యాజమాన్యం బోర్డును కర్నూలులో ఏర్పాటు చేసి, రాలయసీమలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు కోసం 90 వేల ఎకరాలు దానం చేస్తే కనీసం ఒక్క ఎకరాకైనా మా ప్రాంత రైతులకు నీరు అందించని ఈ ప్రభుత్వాలను ఏమనాలని ఆవేదన వ్యక్తం చేశారు. వెనకబడిన రాయలసీమ ప్రాంతానికి కోస్తాతో సమానంగా ఎంఎల్‌ఏ, ఎంపీ సీట్లు, నీరు, నిధులు, నియామకాలు విషయంలో సమాన ప్రతిపత్తి కల్పించాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉషారాజు, భీమిరెడ్డి, భాస్కర్, ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

## 3న దక్షిణ షిర్డీ సాయినాథుని సన్నిధిలో వనభోజనం

**కర్నూలు విద్య నవంబర్ 1, ప్రభాతవార్త ;** నగరంలోని దక్షిణ షిర్డీ సాయినాథుని సన్నిధిలో ఈ నెల 3న గురువారం వనబోజనం. కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ శ్రీ శ్రీ సాయిబాబా భక్త మండలి సభ్యులు తెలిపారు. కార్తీక దిపోత్సవం పురస్కరించుకొని సాయినాథడు భక్తులకు లక్ష్మీదేవి, గజ లక్ష్మి అలంకరణతో దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు.మధ్యాహ్నం 12 గంటలకు హారతి అనంతరం ఉసిరి వద్ద భక్తజనం కోసం వనభోజనాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే సాయంత్రం 6.30 గంటలకు సంధ్య హారతి ఉంటుందన్నారు. రాత్రి 8 గంటలకు పల్లకి సేవ రాథోత్సవం నిర్వహిస్టమన్నారు. అనంతరం విచ్చేసిన భక్తులకు సాయిబాబా పేర అల్పాహారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావునా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా కృపకు పాత్రులు కావాలని కోరారు.

